

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు

2వ పేజీలో...


నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 11

నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఫోన్ ట్యాపరింగ్ కేసులో బి ఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు పోలీసులు నోటీసులు ఇచ్చారు ఈ కేసులో ఇప్పటికే


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 12, నవంబర్ 2024 | 16 పేజీలు

# అన్నదాత.. ఆగం

### కలెక్టర్ కన్నెర్ర చేసినా .. కదలని అధికార యంత్రాంగం





2 లో..

- సస్పెన్స్‌లు, షోకాజ్ నోటీసులు జారీ
- ఆశించిన స్థాయిలో ముందుకు కదలని ధాన్యం తూకాలు
- మొద్దు నిద్ర వీడని అధికారులు
- కొనుగోలు కేంద్రాల్లో మూలుగుతున్న ధాన్యపు రాశులు
- ముందుకు రాని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు
- యాదాద్రి జిల్లాలో తూకానికి నోచుకోని సీ గ్రేడ్ ధాన్యం

భువనగిరి, ప్రభాతవార్త :

విధుల పట్ల అలసత్వం ప్రదర్శించే అధికారులపై జిల్లా కలెక్టర్ కొరడా జులిపిస్తున్నా కొన్ని శాఖల అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నా క్షేత్రస్థాయిలోని అధికారులు తూకాలను ఆశించిన స్థాయిలో ముందుకు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా అన్నదాతలు ఆగం ఆగం అవుతున్నా ... అందుకు సంబంధించిన అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణిలోనే కొనసాగుతుంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడిచిపోతున్నా నేటికి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో గింజ తూకాలు వేయని కొనుగోలు కేంద్రాలు సైతం ఉండడం గమనార్హం. జిల్లాలో 369 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 11

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక



2 లో..

# ఉల్లి లొల్లి!

### వారంలోనే రెండింతలు పెరిగిన ధరలు..!!

### కోయకుండానే ఉల్లి కన్నీరు పెట్టిస్తుంది



కేవలం వారం రోజుల్లోనే రెండు సార్లు ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. పలు చోట్ల కిలో ఉల్లి వందకు చేరువలోకి చేరింది. గతంలో టమాట ధరలు అల్లాడించాయి. ఇప్పుడు దాని స్థానంలో ఉల్లి చేరిందని పలువురు వాపోతున్నారు..

ప్రభాతవార్త, నల్లగొండ బ్యూరో

2లో ...

## ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ నివేదిక పంపాలి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

సూర్యాపేట నవంబర్ 11 ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్



2 లో..

# అన్నదాత ఆగం

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలని ప్రతిపాదించగా ... ఆదివారం నాటికి కేవలం 320 కొనుగోలు కేంద్రాలు మాత్రమే కొనుగోలు చేసినట్లు అందులో 225 కొనుగోలు కేంద్రాల నుంచి 4443 మంది రైతుల నుంచి 51,746 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా భూధాన్‌పోచంపల్లి, చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట, బీ.బీ.నగర్, మండలాల పరిధిలో ధాన్యపు రాశులు కొనుగోలు కేంద్రాలలోనే తూకాలు నోచుకోక రాశులుగా మూలుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీలు చేసి క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తున్నా ... తూకాలను వేగవంతం చేయడానికి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందే తప్పా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ధ్యాసనే లేకపోవడం పట్ల స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ... గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), మోటకొండూర్ మండలాల్లో కొనుగోళ్ళను మందకోడిగా నిర్వహిస్తుండడంతో విసిగి వేసారి అనేకమంది రైతులు అడ్డికిపావు శేరు మధ్య దళారీలకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్య ధోరణితో విసిగివేసారి మధ్యదళారీలకు అమ్ముకుంటున్న రైతుల గోసలు చూసి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేవడానికి మొగ్గు చూపడం లేదు. ఈ పరిస్థితి జిల్లా ఉన్నతాధికారులకు చేరకుండా తేమ రావడం లేదంటూ కుంటి సాకులు చూపుతూ తప్పుడు గణాంకాలు చేరవేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా .. కొన్ని మండలాల్లో తూకం వేసిన దాఖలాలు లేకపోయినప్పటికి సీ గ్రేడ్ ధాన్యాన్ని నేటికి జిల్లాలో గింజ తూకం వేయకపోవడం పట్ల వ్యవసాయ రైతాంగం మండిపడుతుంది. ఇదిలా ఉండగా ... జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండలంలో కొనుగోలు కేంద్రాలను అకస్మిక తనిఖీలు చేయడానికి జిల్లా కలెక్టర్ వెళ్ళగా ఆ మండల పీఏసీఎస్ సీఈవో విధులకు గైర్హాజరు కావడమే కాకుండా విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారని వస్తున్న ఆరోపణలపై అక్కడి సీఈవో జైహిందర్‌ను సస్పెండ్ చేశారు. ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధరను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఒకవైపు అదనపు కలెక్టర్, మరోవైపు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అకస్మిక తనిఖీలు చేపడుతున్నా కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయాల్సిన క్షేత్రస్థాయి నిర్వహకులు సన్నధాన్యం తూకం వేయడానికి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుండడంతో గత్యంతరం లేక అనేక కొనుగోలు కేంద్రాల్లోని రైతులు మధ్య దళారీలకు ధాన్యాన్ని అమ్ముకుంటుండడంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం లేక వెలవెలబోతున్నా కొనుగోలు కేంద్రాలు సైతం జిల్లాలో కొన్ని మండలాల్లో దర్శనమిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప రైతుల ధాన్యాన్ని తూకం వేయలేకపోతుండడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికైనా మరోమారు కలెక్టర్ కన్నెర్ర చేయకముందే నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పండించిన ధాన్యాన్ని ఏ మేరకు కొనుగోలు చేసి మద్దతు ధర కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. ప్రతి అధికారి తన పరిధిలో 2 కి మించి ఫిర్యాదులను పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు. నామమాత్రంగా ఫిర్యాదులను తీసుకోవద్దని, తప్పనిసరిగా పరిష్కరించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10 ఇండ్లను సర్వే చేయాలని, జిల్లా వ్యాప్తంగా సర్వేను వేగవంతం చేయాలని అన్నారు. అలాగే సర్వే ఫారాలను భద్రపరిచేందుకు ట్రంకు బాక్సులు ఇవ్వనున్నామని, ఎలక్షన్ సామాగ్రి పరిచినట్లుగానే ఈ ఫారాలను భద్రపరచాలని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులు పెంపొందించేందుకు గాను జీవనోపాదులు, అటవీ, చేనేత రంగాల కింద యంత్ర పరికరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ఎంపీ లాడ్స్, ఇతర పథకాల కింద వీటికి నిధులు వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు ,వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన “దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్“ అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనుల కు లబ్ధి చేకూరనుందని, 26 రాష్ట్రాలు ,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు .అందువల్ల సంబంధిత డివిజన్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన ప్రాంతాల గిరిజనులకు మేలు చేయాలని అన్నారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లా జాతీయ జాబితాలో చేరేందుకు కృషి చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 న దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారని, అయితే ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ విషయమై కోఆర్డినేషన్ మీటింగ్ తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# శుద్ధ దశమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు

## - భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

*ఖమ్మం కల్చరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:-*

నగరంలోని శివాలయాల్లో కార్తీక శుద్ధ దశమి సందర్భంగా సోమవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్థానిక గుంటు మల్లేశ్వరస్వామి దేవస్థానంలో తెల్లవారు జామున 4గంటల నుండి స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. దేవాలయంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. గోపూజ, లక్ష్మి గణపతి పూజలు నిర్వహించారు. కాల్వొడ్డు సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి వారికి నవకళాభిషేకం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా నగరంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. గుంటుమల్లేశ్వర స్వామి ఆలయ ఇఓ చుండూరు రామకోటేశ్వరరావు,పూజారులు దాములూరి వీరభద్రశర్మ, దాములూరి కృష్ణశర్మలు,రామారావు,సత్యనారాయణ సహిత వీరా ంజనేయ స్వామి అర్చకులు ఎస్‌బి. కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. సత్యనారాయణ సహిత వీరా ంజనేయ స్వామి ధర్మకర్తమండలి బచ్చు మురళీకృష్ణ, చల్లా సత్యనారాయణ,గుండు లక్ష్మీనారాయణ ఆకుల మల్లికార్జునరావు, కాల్వొడ్డు ఆంజనేయ స్వామి మేనేజర్ బి.రామచంద్రమూర్తి, సభ్యులు చల్లా సత్యనారాయణ, రంగరాజు ఊర్మిళ, అర్చకులు కృష్ణమాచార్యులు, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆలయ పూజారులు పార్వతీశంశర్మ, రామాలయం ధర్మాధికారి రామకిషన్‌రావు, కార్యదర్శి కిషోర్ గుప్తా, అర్చకులు నరహరి కౌశికచార్యులు, దేవాలయ సిబ్బంది దీపక్,ఉపేందర్,కృష్ణ,ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమము అధ్యక్షులు కటకం చిన హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొదుమూరు లక్ష్మణమూర్తి,కోశాధికారి తుళ్ళూరు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి.. లొల్లి..!

(మొదటి పేజీ తరువాయి..)

గత కొంత కాలంగా నిత్యవసర ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అసలే అత్తెసరు ఆదాయంతో ఈసురోమంటూ కుటుంబాన్ని ఈదే సామాన్యుడు ఈ పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోతున్నాడు. బియ్యం, పప్పు, ఉప్పుల ధరలు అందనంత ఎత్తులో ఉన్నాయి. దీనికి తోడు నిన్నమొన్నటి వరకు కురిసిన వర్షాలకు పంటలు కూడా వరునుడు ఎత్తుకుపోయాడు. దీంతో నిత్యవసర సరుకుల ధరలు మరింత పైపైకి ఎగబాకుతున్నాయి. ఓ పక్క పెరిగిన ధరలతో అల్లాడిపోతుంటే.. మరోవైపు టమాట, ఉల్లి ధరలు కూడా ఠారెత్తిస్తున్నాయి. వారం క్రితం కాస్త పర్లేదు అనేంతగా రూ. వందకు 4 కేజీల వరకు విక్రయించిన వ్యాపారులు హఠాత్తుగా ధరలు పెంచేశారు. కేవలం వారం రోజుల్లోనే రెండు సార్లు ధరలు పైకెగబాకాయి.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇదే తంతు కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.40 నుంచి 60 వరకు పలికిన కిలో ఉల్లిపాయల ధర ఇప్పుడు రూ.70 నుంచి 80కి చేరింది. కొన్ని ప్రాంతాల్లో రూ.80 కంటే అధిక ధర పలికడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ బడ్జెట్లు తల్లకిందులై వినియోగదారులు అల్లాడిపోతున్నారు. ఇక వ్యాపారులు మాత్రం ద్రవ్యోల్బణంతోపాటు ఉల్లి కొనుగోలు ధరలు పెరగడమే ఇందుకు కారణమని చెప్తున్నారు. కిలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.70కి పెరిగిందని, అమ్మకాలపై ప్రభావం చూపుతుండటం వల్లనే విక్రయాలు తగ్గాయని అంటున్నారు. అయినప్పటికీ ఉల్లిపాయలను జనం కొంటూనే ఉన్నారని మార్కెట్‌లోని ఓ వ్యాపారి తెలిపారు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలపై వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి, టమాట ధరలు కూడా రెట్టింపు కావడంతో కొనుగోలుదారులు వాపోతున్నారు. పెరిగిపోతున్న ధరలకు ప్రభుత్వం కళ్లెం వేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి..)

జైల్లో ఉన్న తిరుపతి అన్నతో ఫోన్ కాంటాక్ట్ ఉండడంతో విచారణకు రావాలని ఆదేశించారు ఇవాళ జూబ్లీహిల్స్ లోని ఏసిపి ఆఫీసులో విషయానికి రావాలని నోటీసులలో పేర్కొన్నారు తాజాగా నోటీసులపై చిరుమర్తి లింగయ్య స్పందించారు విచారణ కు హాజరైనందుకు సమయం కావాలని పోలీసులను కోరారు అనారోగ్యం కారణంగా ఇవాళ విచారణకు హాజరు కాలేనని అన్నారు ఈ నెల 14వ తేదీన హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని రిక్వెస్ట్ చేశారని జూబ్లీహిల్స్ ఏసిపి వెంకటగిరి స్పష్టం చేశారు ఫోన్ ట్యాబరింగ్ కేసు నిందితులతో చిరుమర్తి లింగయ్య కు ఉన్నాయని ఏసీబీ తెలిపారు లింగయ్య విచారణ ఆధారంగా మరి కొంతమంది నేతలను విచారిస్తామని అన్నారు

# ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ నివేదిక పంపాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి సమస్యలపై విన్నపాలను స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా దరఖాస్తులను పంపడం జరుగుతుందని వాటి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్లోనే వివిధ శాఖల సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా వారి అటెండెన్స్ వివరాలు నివేదికను పంపాలని హాజరు శాతం సరిగా లేని వారి పనితీరును పరిరక్షించాలని కలెక్టర్ తెలిపారు న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం పై కమిటీలను ఏర్పాటు చేసి మండలాలు వారిగా మున్సిపాలిటీల వారిగా కమిటీలను ఏర్పాటుచేసి లిట్రసి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చదువు రాని వారిని గుర్తించడం జరిగిందని మొదటి దశగా 27,840 మందికి వాలంటీర్స్ ద్వారా చదువు నేర్పించడం జరుగుతుందని, దీని కొరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతంగా జరగాలని మన ఎనిమరేటర్స్ సూపర్వైజర్లు జాగ్రత్తగా నింపాలని జిల్లాలో ఇప్పటివరకు 54 వేల 626 గృహాలను సర్వే చేయడం జరిగిందని ప్రజలు పూర్తిగా సహకరించాలని ఏ అధికారి కూడా సెల్ ద్వారా వివరాలు సేకరించరని దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి ఓటీపీని కూడా అడగరని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి జి డి వో శంకర్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ ,పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు

# నందికొండలో ముమ్మరంగా కుటుంబ సమగ్ర సర్వే కొనసాగుతుంది

పన్నెండు వార్డుల లో 37 బృందాల ద్వారా సర్వే కొనసాగుతుంది
ఇంచార్జ్ కమిషనర్ రామదుర్గా రెడ్డి పర్యవేక్షణలో సర్వే నిర్వహిస్తున్నారు



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ ॥** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నా కుటుంబ సర్వే సోమవారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పైలాన్ కాలనీలలో ముమ్మరంగా కొనసాగుతుంది నందికొండ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రామదుర్గా రెడ్డి పర్యవేక్షణలో మున్సిపాలిటీ 12 వార్డుల్లో 37 బృందాలు ఏర్పాటు చేశారు, బృందాలు ఇంటింట ముమ్మరంగా కుటుంబ సమగ్రహా సర్వే సర్వేలు కొన సాగిస్తు న్నారు, సమగ్ర సర్వేలో (సామాజిక,ఆర్థి క,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే )తదితర అంశాలపై సర్వే కొనసాగుతుంది,ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు సర్వేకు వచ్చినప్పుడు కుటుంబ పెద్ద ఆధార్,రేషన్ కార్డులను చూపాలని సూచించారు,సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డంలో సులభమవుతుందన్నారు,పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సమగ్ర సర్వేకు సహకరించాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ్ కుమార్, ఎనిమినేటర్ నామ నరసన్న,మున్సిపల్ సిబ్బంది ఉమా మహేష్, మహేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

: మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ఘన నివాళులుప్రిన్సిపల్ రాజశేఖర్



**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ ॥** దేశంలో నే విద్యకు విశిష్టమైన సేవలను అందించి,దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి మోలానా అబుల్ కలాం ఆజాద్ అని నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ అన్నారు.సోమవారం జాతీయ విద్య దినోత్స వం సందర్భంగా నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్స వం వేడుకలు నిర్వహించారు,అనంతరం మోలానా అబుల్కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు,దేశంలో అందరికీ ఉచిత విద్యతో పాటు అనేక విద్యా సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్జిఎస్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా లాలునాయక్ రమేష్ నాయక్

*పెద్దవూర, నవంబర్ 11 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా రమావత్ లాలునాయక్,రమావత్ రమేష్ నాయక్ లను ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈనెల 10వ తారీఖున తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిరావత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామవత్ నరేష్ నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్ కలిసి వారిని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై అనునిత్యం అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కాక ఇప్పటికీ గిరిజనులు పేదరికంలోనే ఉన్నారని అన్నారు మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 11:*

అనుముల మండలం హాజరిగూడం గోపాల మిత్ర సెంటర్ పరిధి ఇబ్రహీం పేట గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో "ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేయడం, ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా 50 దూడలకు చూడి పరీక్షలు నిర్వహించి దూడలకు నట్టల నివారణ మందులు వేసి, రైతులకు కృత్రిమ గర్భధారణ మరియు మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇచ్చి, పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, వి ఏ ఎస్ డాక్టర్ మహిపాల్ రెడ్డి, సూపర్వైజర్ నడ్డి బాలరాజు యాదవ్,కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు గోపాల మిత్రులు జానపాటి కోటేష్,అనిల్ కుమార్,లాలు,రవి, గ్రామ పెద్దలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో రెండవ స్థానంలో నిలిచిన ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థి

*హాలియా ప్రభాతవార్త నవంబర్ 11:*



హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం పవన్ ఈనెల 7, 8,9 తేదీలలో తెలంగాణ రాష్ట్ర 68వ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపూర్ కేంద్రంలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇందులో ఎం పవన్ ఉత్తమ ప్రతిభను కనబరిచాడు ఈ సందర్భంగా ఆకాంక్ష పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు, ప్రిన్సిపల్ రవీందర్ యాదవ్, డైరెక్టర్లు ఉన్నం శ్రీనుబాబు ,శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయ బృందం పవన్ను ప్రత్యేకంగా అభినందించారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పర్యవేక్షించిన ఎపిఎం నరసింహ

*తిరుమలగిరి(సాగర్),11నవంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సమగ్ర ఇంటింటి సర్వేను సోమవారం మండలంలోని నాయకుని తండాలో ఏపిఎం నారసింహ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుని తండాలో సుమారు 400 ఇండ్లు ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,ఉపాద్యాయులు పెరిక అంజయ్య,రామాచారి,గ్రామ నాయకులు నాగేందర్ నాయక్,బిచ్యాలు నాయక్,ముని,చాంప్లా,శంకర్, దేవుల,తులచ,మంగ,పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్ తో 5 గేదెలు మృతి

సుమారుగా ఐదు లక్షలు నష్టపోయిన రైతులు



**పెద్ద అడిశర్లపల్లి ॥నవంబర్ ప్రభాతవార్త:** విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఐదు గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద గుమ్మడం గ్రామపంచాయతీలో సోమవారం నాడు చేస్తుంది, బాధిత రైతులు రమణ పల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి ముత్యాలమ్మ, వన్నె కంటి నాగేష్ లు రోజువారి మాదిరిగానే గేదెలను మేతకు తీసుకెళ్లారు, వ్యవసాయ పొలం మధ్యలో కరెంటు తీగలు తెగి క్రింద ఉన్నాయి, వాటిని గమనించని రైతులు గేదెలను తప్పించలేదు, దాంతో ఆ కరెంటు తీగలు తగిలి ఐదు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి, సుమారు 5 లక్షలు నష్టపోయినట్లు రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, తమ కుటుంబాలకు జీవనాధారం కోల్పయామని,ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు,

# సర్వే సూపర్వైజర్లతో ఆర్డీవో తక్షణ సమావేశం

*మర్రిగూడ,11నవంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలో జరుగుతున్న సర్వేల సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్న అధికారులతో సోమవారం మర్రిగూడ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఛాంబర్లో తక్షణ సమావేశం నిర్వహించినట్లు తెలిసింది.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో కుల గణన సర్వే విషయంలో వెనుకబాటుకు గురైందని అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమగ్ర సమాచారం.అయితే ఆర్డీవో సమావేశానికి స్థానిక సర్వే సూపర్వైజర్లతో సమావేశమయ్యారు. గ్రామాలలో ఎన్యుమరేటర్లకు కనీస సౌకర్యాలు లేవని,మెటీరియల్స్ అందడంలేదని,, దీంతో వారు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమావేశంలో అధికారులు చర్చించారు.కాగ ఈ విషయాలను గోప్యంగా ఉంచేందుకు సంబందిత అధికారులు మండల విలేకరులకు తెల్పకపోవడం గమనార్హం.ఆర్డీవో మాట్లాడుతూ సర్వేలో అవకతవకలకు పాల్పడిన అధికారులుగాని, ఎన్యుమరేటర్ల పైనగాని చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది.కార్యక్రమంలో మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాసులుతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ ॥:** హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు అంగడి బజార్ కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మన్,బి.ఆర్.యస్ పార్టీ ఫ్లోర్ లీడర్.... వర్ర వెంకట్ రెడ్డి గంగ భవాని నూతన గృహప్రవేశ మహోత్సవంలో నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,హాలియా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం,అంజద్ ఖాన్,జలీల్, సీకేయూత్ అధ్యక్షులు బండి రమేష్,షరీఫ్ , తెలంగాణ ఉద్యమ నాయకులు గడ్డం సోము,రావులపాటి ఎల్లయ్య,దుండిగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక వయోజన స్త్రీ విద్యలకు ఆద్యుడు అబుల్ కలాం ఆజాద్

.కోదాడ నవంబర్ 11 ప్రభాతవార్త:

దేశంలోని విద్యావ్యవస్థలో ఐ.ఐ.టి, యు.జి.సి, ఐ.ఐ.ఎం లు స్థాపించి సాంకేతిక ఉన్నత విద్యలను చేరువలోకి తీసుకువచ్చి, స్త్రీలకు, వయోజనులకు విద్యను అందుబాటులోకి తేవడంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కీలక భూమిక పోషించారని కేఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ యన్. రమణారెడ్డి, ఎన్.ఎస్.ఎస్ విభాగం ప్రోగ్రాం అధికారి, వేముల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు సోమవారం. సోమవారం కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖా మంత్రి,,స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యన్. రమణారెడ్డి ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం పోరాడి, స్వాతంత్రాన్ని తేవడమే కాకుండా, మతసామరస్యం కోసం అహర్నిశలు శ్రమించారని, భారతదేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కోసం వారు చేసిన కృషి అభినందనీయం అన్నారు.



ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. లక్ష్మయ్య, ఆర్ .పిచ్చి రెడ్డి, జి .యాదగిరి,వి. బల భీమారావు, ఆర్. రాజేష్, ఎం .రత్న కుమారి, బి. రమేష్ బాబు, జి .వెంకన్న, పి. తిరుమల ఆఫీసు సిబ్బంది కె. శాంతయ్య, ఆర్ .చంద్ర శేఖర్, ఎస్.వెంకటేశ్వర చారి,మమత అధ్యాపకులు ఎస్. గోపికృష్ణ, ఎం. చంద్రశేఖర్, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కే.ముస్తఫా, ఈ.సైదులు, ఎస్.కె.ఆరిఫ్, డి ఎస్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నత్త నడకన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం

కోదాడ టౌన్, నవంబర్ 11,ప్రభాతవార్త :

అనుమతులేని ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ పథకం కోదాడ మున్సిపాలిటీలో నత్తనడక నడుస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఎల్ఆర్ఎస్ పథకానికి 16,500 దరఖాస్తులు లాగా నేటి వరకు సుమారు 8000 మాత్రమే పరిష్కారానికి నోచుకున్నాయి. ప్రభుత్వానికి ఆదాయం సమర్పించడంతో పాటు నిర్మాణాలకు అనుమతి పొందేందుకు ఎల్ఆర్ఎస్ ఉపయోగకరమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం తోడు ప్రజల అనాసక్తి దరఖాస్తుల పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇటీవల పట్టణంలో నిర్మాణరంగం కొద్ది మేరకు వెనుక పట్టడంతో పాటు ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న ఫ్లాట్లు నగర శివారులో ఉండడంతో ప్రస్తుతం ఎల్ఆర్ఎస్ అనుమతికి ఆసక్తి చూడం లేదు.రూ.1000 చెల్లించిన దరఖాస్తుదారుల వివరాలు సైతం అధికారుల వద్ద స్పష్టంగా లేకపోవడంతో కొద్ది మేరకు ఈ పరిస్థితి ఏర్పడింది. పలువురు నాడు ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసినప్పటికీ ఆ ప్రదేశాన్ని ఇతరులకు విక్రయించడంతో కొనుగోలుదారుల వివరాలు మున్సిపాలిటీ పట్టణ సిబ్బంది వద్ద లేకపోవడంతో కొంత జాప్యం జరుగుతుంది. దీనికి తోడు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత కూడా దరఖాస్తుల పరిష్కారానికి అవాంతరాలు ఏర్పడుతున్నాయి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు అనుమతులు పొందినట్లయితే మున్సిపాలిటీకి ఆదోని నటించడంతోపాటు నిర్మాణా అనుమతులు పేరిట భారీ మొత్తం అందే అవకాశం ఉంది

# క్రీడా కుసుమాలు గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

నడిగూడెంలో రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు కృషి

పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి







**నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త.** గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ క్రీడా కుసుమాలుగా తయారవుతున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలలకు, గ్రామాలకు, తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎమ్మెల్యే నల మాదా పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారము 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లా డారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల మార్చి ఫాస్ట్ ను స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే, బిఆర్ అంబేద్కర్, ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడల జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వ రా ట్లా డు తూ వి ద్యా ర్థు లు క్రీడల్లో రాణించా లన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహము కల్పి స్తుందన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభను కనపరుస్తున్నారన్నారు. నాలుగు రోజులపాటు జరిగే స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రతిభను చాటి పాఠశాలలకు మంచి పేరు తేవాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. నడిగూడెంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని ఈ మేరకు తన వంతు కృషి చేస్తానన్నారు. పాఠశాల 14 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నందున రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించవచ్చున్నారు. ఈ మేరకు గురుకుల విద్యాసంస్థల సొసైటీ అధికారులతో మాట్లాడుతానన్నారు. విద్యార్థులు ఇప్పటినుంచే క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తుల్లో క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాల నుంచి 9 టీములు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనేందుకు రావడంతో వారిని ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. 765 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే తిలకించారు. విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి పాఠశాల నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, డి సి ఓ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పద్మ, వెంకటేశ్వర్లు, ఝాన్సీ అరుణ కుమారి, విజయలక్ష్మి, ఎంఈఓ ఉపేందర్ రావు మాజీ జడ్పిటిసి బాణాల కవిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ రాజేష్, నాయకులు పుల్లారెడ్డి, నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, పందిరి వెంకటరెడ్డి, దున్న శ్రీను, చెల్లంచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ కోర్టు


కోదాడ, నవంబర్ 11 ప్రభాతవార్త:



పట్టణంలో నూతన కోర్టు భవనం పూర్తయ్యేంతవరకు తాత్కాలికంగా రెండు సంవత్సరాలపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ గోవర్ధన్ రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారి వర్షం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె మూర్తి, గట్ల నరసింహారావు, చింతకుంట్ల రామిరెడ్డి, దేవ బత్తిని నాగార్జున, ఎలక సుధాకర్ రెడ్డి,సిలువేరు వెంకటేశ్వర్లు, శరత్ బాబు,ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య,సీతారామరాజు, , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవం

నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త.



నడిగూడెం కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నడిగూడెం కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది.

## ఆలయాల్లో అభిషేకాలు

నడిగూడెం, నవంబర్ 11, ప్రభాతవార్త



కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాల్లో సోమవారము అభిషేకాలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు వేకువ జామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలకు వెళ్లారు. అభిషేకాల్లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులయ్యారు. నడిగూడెం శ్రీ కోదండరామస్వామి, రత్నవరం, సిరిపురం, వల్లపురం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ట్రాక్టర్ డ్రైవర్ల భారీ ధ్వనులతో స్పీకర్ పెట్టవద్దు



**మునగాల నవంబర్ 11 ప్రభాతవార్త** రైతన్నలు వడ్లను పొలాల దగ్గర నుంచి మిల్లుకు ట్రాక్టర్ల మీద బోరేం లతో తీసుకు వెళుతున్న సమయంలో ట్రాక్టర్ల పై భారీ ధ్వనులతో స్పీకర్లు పెట్టవద్దని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాటి వలన వెనకనుంచి వచ్చే వాహనాల హారన్ శబ్దం వినపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు, ఇబ్బంది పడాల్సి వస్తుందని దీన్ని గమనించి రైతన్న లు ఎవరూ వడ్లని మిల్లులకు తీసుకెళ్లే క్రమంలో ట్రాక్టర్లకు స్పీకర్లు పెట్టుకొని వెళ్ల వద్దన్నారు. ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ప్రతి ఒక్కరి శ్రేయస్సు దృష్ట్యా అలా స్పీకర్లు పెట్టుకునే వెళ్ళిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. రైతన్నలు ట్రాక్టర్ తో వడ్లను మిల్లులకు తీసుకు వెళ్ళేటప్పుడు స్పీకర్లు పెట్టుకొని వెళ్ళవద్దని ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణ

*నేరేడుచర్ల నవంబర్ 11 (ప్రభాతవార్త)*

భారతదేశపు మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధులు మాట్లాడుతూజాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లైన్స్ క్లబ్ ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పెన్నులను అందజేయడం అభినందనీయమన్నారు,లయన్స్ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అధికంగా సహాయం చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలోని పేద




విద్యార్థులు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ఉపయోగించుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు ,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యడవల్లి అనంతరెడ్డిక్లబ్ మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు క్లబ్ కోశాధికారి ఎస్ కే యూసుఫ్ క్లబ్ సభ్యులు చిత్తం విశ్వనాథ్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు మాధురి తదితరులు పాల్గొన్నారు

## మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కౌండిన్య ఫంక్షన్ హాల్‌నందు సోమవారం కార్తీక మాసం పురస్కరించుకొని అయ్యప్ప, శివమాల భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పడిపూజ కార్యక్రమం వందలాది మంది మాలధారణ చేసిన భక్తుల నడుమ అంగరంగ వైభవంగా భక్తి పారవశ్యంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కార్తీకమాసంలో అయ్యప్పలచే పూజా కార్యక్రమం నిర్వహించి వారికి సద్ది ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప, శివుని అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బెల్లంకొండ అమర్‌గౌడ్, పండ్ల హుస్సేన్‌గౌడ్‌లతోపాటు నాయకులు షేక్ సైదా, మాజీ డిసిసి వైస్ ప్రెసిడెంట్ మున్నూర్ అలీ, గౌడ సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, కాంగ్రెస్ నాయకులు కోలపూడి యోహాన్, ఎరగాని గురవయ్య, మాజీ కౌన్సిలర్ రవినాయక్, తేజావత్ సైదులు నాయక్ భారీ సంఖ్యలో అయ్యప్పలు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ పట్టణ సిపిఎం కార్యదర్శిగా పల్లె వెంకట్ రెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త, నవంబర్ 11,*

హుజూర్ నగర్ పట్టణ సిపిఎం కార్యదర్శిగా పల్లె వెంకటరెడ్డిని ఈనెల 10 న జరిగిన పట్టణ 19వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 25 మందితో నూతన కమిటీ ఏర్పడగా పట్టణ గైడర్ గా నాగారపు పాండు వ్యవహరించనున్నారు..ఈసందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో పేదల సమస్యలే ప్రధాన ఎజెండాగా వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగిస్తామన్నారు.ఈ మహాసభలో అనేక ప్రజా సమస్యల పరిష్కారానికై తీర్మానాలు చేశామని తెలిపారు. పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు,పెన్షన్లు,రేషన్ కార్డుల సాధనకు ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టాలని, నియోజకవర్గంలో వేలాదిమంది ప్రజలు ఉన్నారని,నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ కు జిల్లా హాస్పిటల్ గా గుర్తించాలన్నారు .రామస్వామి గట్టువద్ద నిర్మిస్తున్న ఇండ్లు పూర్తి అయిన వెంటనే రాజకీయం జోక్యం లేకుండా పేదలకు పంచాలన్నారు. పట్టణంలో పరిష్కారం కానీ అన్ని ప్రజా సమస్యలపై దశలవారీగా ఆందోళన, పోరాటాలు సాగించి అభివృద్ధి వైపు హుజూర్నగర్ వెళ్లేలా కృషి చేస్తామని అన్నారు .ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోన,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, తురక వీరయ్య,ఇందిరాల త్రివేణి, ఎలకా సోమయ్యగౌడ్, రేపాకుల వీరస్వామి,శీలం వెంకన్న, నకినబోయిన శంబయ్య, చింతకాయల పర్వతాలు,పాశం వీరబాబు,మీసాల వీరబాబు, ముషిని శంభయ్య ,దుగ్గి వేణు,బానోతు వెంకటేష్ నాయక్, వుప్పతల గోవిందు,ఇంటి తిరపయ్య,కిషోర్,బుడిగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అబుల్ కలాం జయంతి

*నేరేడుచర్ల నవంబర్ 11( ప్రభాతవార్త)*



స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో చెరగని ముద్ర వేసిన అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, ప్రణతి నరసింహారావు, శ్రీనివాస్, వెంకన్న సునీత ,అంజయ్య ,నరసింహ ,చారి నరేందర్ ,గణేష్, వీరు ,అపర్ణ, వీరేష్ సిబ్బంది అన్వేష సుశాంత్ వెంకన్న ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## హేమ్లతండాలో సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు నవంబర్ 11 ప్రభాతవార్త*



మండలంలోని హేమ్లతండా, సాధుతండాలలో సోమవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసే సమగ్ర ఇంటింటి కుటుంబసర్వేను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సమాచారాన్ని తప్పులు లేకుండా, పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కోరారు. తండాల్లోని అన్ని కుటుంబాల వారు సమగ్ర కుటుంబ సర్వేలో తప్పకుండా నమోదు చేయించుకోవాలని గిరిజన కుటుంబాలను కోరారు. ఈ సర్వే కార్యక్రమాల్లో సూపర్ వైజర్ దేవిశెట్టి రమణ, గ్రామ పంచాయితీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబుతోపాటు సర్వే సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గాఇమానియేల్

*నేరేడుచర్ల నవంబర్ 11(ప్రభాత వార్త)*



పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి.ఇమానియేల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి డేవిడ్ రాజు తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్య గూడెం ఐక్య పాస్టర్ ఫెలోషిప్ నేరేడుచర్ల అధ్యక్షులు ఏ జాన్సన్ అధ్యక్షతన క్రీస్తు సంఘ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన ఎంపిక ఏకగ్రీవంగా జరిగినట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఇమ్మానియేల్ ను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు కృపానందం, ఉపాధ్యక్షులు యాకోబ్, ప్రధాన కార్యదర్శి దేవాదానం నియోజకవర్గ కోర్ కమిటీ చైర్మన్ టి సుధాకర్, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, చింతలపాలెం, హుజూర్నగర్, మఠంపల్లి మండలాల అధ్యక్షులు ఏ జాన్సన్ , దేవా బిక్షం, పాల్, ఆనోతు పీటర్ , అబ్రహం, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**డిండి,నవంబర్ 11,ప్రభాతవార్త** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. సోమవారం డిండి మండలకేంద్రంలోని డిండి చెరువులో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి చేపపిల్లలను చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తూ కృషి చేస్తుందన్నారు.గ్రామాల్లో చేపలవేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం చేయడానికి చేప పిల్లలను పంపిణీ కార్యక్రమం ఎంతోగాను ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునమాధవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు,మండలపార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నాగార్జునరెడ్డి,యూత్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్‌నాయక్, కిన్నెర హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రావు,మాజీసర్పంచి లక్‌పతినాయక్, నూకం వెంకటేష్, పొలం లక్ష్మన్, శైలేష్, విజేందర్‌రెడ్డి, గడ్డమీది సాయి,బాబూరామ్‌నాయక్,షేక్ ఉమార్,సొసైటీ డైరెక్టర్లు లక్ష్మీ, శ్రీనివాస్, మాత్స్యకార అధికారి మారయ్య,ఎంపీడీవో వెంకన్న, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన టైం పాఠశాల విద్యార్థిని

*..హాలియా, ప్రభాతవార్త , నవంబర్ 11.*

హాలియా మున్సిపాలిటీ లోని టైం పాఠశాలకు చెందిన సముక్త ఈ నెల 8,9,10 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 7 వ నెట్ బాల్ పోటీలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన పోటీలలో నల్లగొండ జిల్లా ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, పి ఈ టిలు సముక్త ని అభినందనలు తెలియజేశారు.



## సన్నిధానంలో స్వాములకు అన్నదానం

*కోదాడ, నవంబర్ 11 ప్రభాతవార్త:*

అయ్యప్ప స్వాములకు గత 10 సంవత్సరాలుగా సన్నిధానంలో నిత్యాన్న దాన కార్యక్రమాన్ని న్యాయవాది కాంగ్రెస్ నాయకుడు గాలి శ్రీనివాస్ నాయుడు నిర్వహిస్తున్నాడు.సన్నిధానంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు,, మూడు జిల్లాల సరిహద్దయిన, కోదాడ పట్టణంలో వివిధ ప్రాంతాల నుండి పని నిమిత్తం వచ్చే స్వాముల ఆకలి తీర్చాలనే సంకల్పంతో తన సోదరుడు గాలి రమేష్ నాయుడు పేరు మీద గత 10 సంవత్సరాల నుండి అయ్యప్ప, శివ, వెంకటేశ్వర స్వామి, సకల దీక్ష స్వాములకు ప్రతి సంవత్సరం సుమారు 40 నుండి 50 వేల మంది స్వాములకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపినారు. 11వ సంవత్సరం మొదటి రోజు ఈరోజు అన్నదానానికి 400 మంది స్వాములు పాల్గొన్నారని తెలిపారు ఒరుగంటి రాంప్రసాద్, మాధవి దంపతుల సహకారంతో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు . స్వాములందరూ ప్రతిరోజు అన్నప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సూర్య రెడ్డి, బిఎస్ఎన్ఎల్ శేఖర్, పలువురు పుర ప్రముఖులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# దామెర భీమనపల్లిలో పేరుకుపోయిన చెత్త

...కుక్కలు,పందులు స్వైరవిహారం

... ఆంధోళన చెందుతున్న ప్రజలు

**మర్రిగూడ,11నవంబర్,ప్రభాతవార్త:** మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలో గత కొన్నిరోజులుగా చెత్త పేరుకుపోయి ఉంది. దానిని మున్సిపల్ సిబ్బంది తొలగించకపోవడంతో వాటిలో పందులు,కుక్కలు స్వైరవిహారం చేయడమే కాకుండా ఈగలు దోమలు విజృంభిస్తున్నాయి.దీంతో ప్రజలు రోగాలబారిన పడతామేమోనని ఆంధోళన చెందుతున్నారు.అక్కడ వాలిన ఈగలు దోమలు ఇండ్లలో వస్తువులపై ,తినే ఆహారంపై చేరితే విష జ్వరాలకు ఆస్కారం ఉందని,వెంటనే పేరుకుపోయిన చెత్తను తొలగించాలని 9వ వార్డు ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ సెక్రటరీ లింగస్వామిని ప్రభాతవార్త వివరణ కోరగా ,ట్రాక్టర్ డ్రైవర్ గత రెండు రోజులుగా సొంత కుటుంబ పనులపై ఉన్నందున జాప్యం జరిగిందని,తక్షణం సమస్యను పరిష్కరిస్తామని ఆయన వివరణ ఇచ్చారు.



# మునుగోడు వార్త



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

*చింతపల్లి,11నవంబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మాజి ఎంపిటిసి ఎలిమినేటి అలివేలు నరసింహా తల్లి నిరంజనమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ సోమవారం ఎంపిటిసి నరసింహను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం నిరంజనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి ఎంపిపిలు కొండూరి భవాని పవన్ కుమార్,పల్లా నరసింహారెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి,డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, రవి నాయక్, మాజి జెడ్పీటిసి హరినాయక్, మాజి వైస్ ఎంపిపి ఎరుకల వెంకటయ్యగౌడ్,శత్రజ్ఞరాజు, గున్‌రెడ్డి శ్రీనివాస రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఎల్.వెంకటయ్య,మాజి మండల కోఆప్షన్ జహంగీర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ నల్ల సుధాకర్‌రెడ్డి,మాజి ఎంపిటిసిలు దోతి రెడ్డి, సదానందం, గుణముని కొండల్ యాదవ్, శ్రీరామదాసు, వెంకటాచారి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారపు శ్రీనివాస్,మాజి ఉప సర్పంచ్ సలీం,గోవిందు గిరి, చింతపల్లి గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముషావర్,తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో పథకాలు సాధించిన చండూరు విద్యార్థులు

*చండూరు,11నవంబర్,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలలో చండూరు మున్సిపాలిటీలో గల గాంధీ,గీత,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పథకాలు సాధించారు.మార్షల్ ఆర్ట్స్ పైనిర్ షోటోకన్ కరాటే అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఇంజిపూర్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో చండూరు మండలంలోని గాంధీ,గీత, కృష్ణవేణి పాఠశాలలనుండి 17మంది విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారు.కారింగు అభిరామ్,సంగెపు హర్ష,సంకోజు మణిదీప్ గోల్డ్ మెడల్ సాధించగా, కారింగు మోక్షలక్ష్మి,సంగెపు గాయత్రి, జె.ఓం,సంగెపు జాశ్వంత్,కావలి శశాంక్,ఐతరాజు జాశ్వంత్,సంగెపు చందు సిల్వర్ మెడల్ సాధించారు.బ్రాంజ్ మెడల్‌ను సంగెపు అభిరామ్,కారింగు అనురూప్,సంకోజు సాయి ప్రణయ్,ఇరిగి బానుతేజ పొందారు.ఈ సందర్భంగా విద్యార్థులను ,మాస్టర్ కారింగు రవిని జపాన్ కరాటో అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చీఫ్ఇన్‌స్పెక్టర్ రాపోలు సుదర్శన్,నిర్వాహకులు అభినందించారు.

# ప్రభుత్వ భూమి అక్రమ పట్టాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వ భూమిని ధరణిలో ఎక్కించిన అధికారులు

తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్

**చింతపల్లి ,11నవంబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం తక్కలపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 189లో గల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ పట్టాలు చేశారని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన గూటం ముత్తయ్య గత 70 సంవత్సరాలనుంచి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటే జీవనోపాధి పొందుతున్నారని అన్నారు.ఇదే సర్వే నెంబర్‌లో ఇస్లావత్ బుజ్జి 1.31 గుంటల భూమిని కబ్జా చేసి అధికారులు ,ప్రజా ప్రతినిధుల అండదండలతో ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుగా తన పేరుపై అక్రమ పట్టా చేసుకోవడం జరిగిదని అన్నారు. అంతేకాకుండా రెవెన్యూ అధికారులు గూటం ముత్తయ్య కబ్జాలో , కాస్తులో కాలంలో లేరని నోటీసులు పంపించి తప్పుడు నివేదికను అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కలెక్టర్ పూర్తిగా దర్యాప్తు చేసి ఎలాంటి ఆధారాలు లేకుండా ధరణిలో తప్పుగా నమోదు చేయబడిన ఇస్లవత్ బుజ్జి పేరుపై ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్ 189/18 అ లో ఉన్న 1-31 గుంటల భూమిని ధరణినుండి తొలగించి వారికి సహకరించిన ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని గూటం ముత్తయ్యకు న్యాయం చేయాలని ,లేని ఎడల తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరాహార దీక్షకు పూనుకుంటామని ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు చిన్నోల శ్రీకాంత్, భూ బాధితులు గూటం ముత్తయ్య, గూటం సుజాత,తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడిని పరామర్శించిన స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ నీల భాస్కర్

*మర్రిగూడ,11నవంబర్,ప్రభాతవార్త:*




ఖుదాభక్ష్‌పల్లి గ్రామానికి చెందిన మాదగోని లింగస్వామికి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి పోయింది .హైద్రాబాద్‌లోని సాగర్ రింగ్‌రోడ్డునందు శ్రీఖర హాస్పిటల్‌లో ఆపరేషన్ (స్టార్ హెల్త్ ద్వారా) ఆపరేషన్ చేయించారు.కాగా రోగిని స్టార్‌హెల్త్ జెడ్ఎం క్లబ్ మెంబర్ నీలా భాస్కర్ పరామర్శించి 3లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను క్లెయిం చేయిస్తూ దగ్గరుండి ఆపరేషన్ చేయించారు. అదేవిదంగా స్టార్ ఇన్సూరెన్స్ ద్వారా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబంతో మాట్లాడి భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేయాలి

..డివైఎఫ్ఐ

*మునుగోడు,11నవంబర్,ప్రభాతవార్త:*

మునుగోడు మండలంలోని అన్ని గ్రామాలలో అర్హులైన పేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా పేదలందరికీ వర్తింపజేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మార్వో నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో భాగమైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తక్షణమే అర్హులైనవారందరికీ వర్తింపజేసేవిదంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.కాగా మండలంలోని కొన్ని గ్రామాలలో అధికార పార్టీ రాజకీయ నాయకులు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలను తమ పార్టీలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని మభ్య పెడుతున్నారని ఆరోపించారు.పైరవీలకు తావులేకుండా అర్హులైన పేదలందరికీ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిదంగా ఇందిరమ్మ కమిటీల పని విధానాలను కూడా అధికారులే సూచించేవిదంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు.గ్రామాలలో పైరవీకారులు ఇదే అదునుగా ఇండ్లు ఇప్పిస్తామని పేద ప్రజలనుండి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాలు మొదలయ్యే ప్రమాదం ఉందని ,వారి చేతిలో ప్రజలు మోసపోకుండా అధికారులు చొరవ చూపి ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిఎడల సంఘం ఆధ్వర్యంలో ప్రజలందరినీ ఏకం చేసి ప్రజా పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ,నాయకులు చేకూరి ప్రేమ్‌సాగర్,బొందు శివ,జిల్లపల్లి శివ,తదితరులు పాల్గొన్నారు.




# చేతివృత్తులదారుల సంఘం కమిటి ఉపాధ్యక్షులుగా సల్వోజు రామలింగాచారి

*మర్రిగూడ,11నవంబర్,ప్రభాతవార్త:*

చేతివృత్తులదారుల సంఘం మునుగోడు నియోజకవర్గ స్థాయి కమిటి ఉపాధ్యక్షులుగా మర్రిగూడ మండలానికి చెందిన సల్వోజు రామలింగాచారి ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం,గంజి మురళి,బండా శ్రీశైలంల సమక్షంలో జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రామలింగాచారికి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



# ధరలను అదుపు చేయడంలో విఫలం చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**కేతేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైనటువంటి సిపిఐఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినవి దీనివల్ల ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలు చేయటానికి విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు. అందుకే అధిక ధరలను అదుపు చేయలేని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేటందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జిల్లా కమిటి సభ్యులు బొజ్జచిన్నవెంకులు మండల కార్యదర్శి చింతపల్లి లూర్ధు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు




కోట లింగయ్య, మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, మాజీ సర్పంచ్ ఏల్ల అశోక్‌రెడ్డి, చౌగోని నాగయ్య, గోలి ఎల్లయ్య, చెరుకు సత్తయ్య, కర్ర బాలయ్య, ఒంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా జోనల్ క్రీడల్ ప్రారంభం





**విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యముండాలి**
**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**డిండి,నవంబర్ 11,ప్రభాతవార్త** డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల (బాలికల) లో జరుగుతున్న జోనల్ స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్‌ను సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థిని,విద్యార్థులు పాఠశాలలో నిర్వహించే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం యువతను ప్రోత్స హించేందుకు త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా రంగ అభివృద్ధిపై విధివిధానాలను రూపొందించనున్నట్లు తెలిపారు. దేవరకొండలో క్రీడల అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని వెల్లడించారు. మండలాల్లో మినీ స్టేడియాల నిర్మాణంపై యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్ళు, అన్ని గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలను 40% మేరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు తెలంగాణ దర్శిని కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునమాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్‌యాదవ్, మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, ఎంపీడీవో వెంకన్న, మండల తహసీల్దార్ ఆంజనేయులు, మండల విద్యాధికారి గోప్యనాయక్, ప్రిన్సిపాల్ శిరీష, పిఎసిఎస్ చైర్మన్ నాగార్జునరెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, మాజి సర్పంచ్ లక్పతినాయక్, నూకం వెంకటేష్, ఖలీమ్, పొలం లక్ష్మన్, శైలేష్, విజేందర్‌రెడ్డి, గడ్డమీది సాయి, బాబురామ్ నాయక్, అర్జున్‌ప్రసాద్, వివిధ పాఠశాల పిఈటీలు, పిడిలు పాల్గొన్నారు.

# దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


**చిట్యాల రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త :**




చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దివీస్ లేబరోటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వైద్యుడు జయంత్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించి, అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికే కాకుండా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపా లన్నారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వెంకట్ రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయుడు మసరం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, రామిరెడ్డి, దివీస్ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ, వి. వంశీ పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్

**కేతేపల్లి, నవంబర్ 11, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల సైదులు ముదిరాజ్ మనవడి శుభకార్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మీరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కొండకిందిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు లగిశెట్టి శేఖర్ యూత్ కాంగ్రెస్ నాయకుల పాల్వాయి ప్రవీణ్ కుమార్, కోట్ల జానకి రాములు లింగయ్య యాదవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను బిజెపికి తాకట్టు పెట్టారు

**కట్టంగూర్,నవంబర్ 11,ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ బిజెపికి బిటీమ్ అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొనడం విడ్డూరంగా ఉందని టిపిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్‌లు విమర్శించారు. ఈమేరకు సోమవారం వారు కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకుండా కేసీఆర్ తనబిడ్డ లిక్కర్ కేసులో 165 రోజులు జైల్లో ఉన్నప్పుడు మోడీతో చీకటి ఒప్పందం చేసుకొని ఎంపీ సీట్లు అన్ని కూడా బిజెపికి సపోర్ట్ చేయడము బిడ్డను రిలీజ్ చేయించుకున్నది మోడీతో ఒప్పందం చేసుకొని బిఆర్ఎస్ పార్టీని తాకట్టు పెట్టింది నిజం కాదా అని వారు ప్రశ్నించారు. బిజెపి పార్టీకి బీటీమ్ బిఆర్ఎస్ పార్టీ అని గుర్తుంచుకోవాలని, కెసిఆర్ కాళేశ్వరం, మిషన్ భగీరథ పేరు మీద లక్షల కోట్లు దోపిడీ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. టిఆర్ఎస్ అవినీతిని చూసి ప్రజలందరూ చూసి బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ సిగ్గు రాలేదా నిన్నగాక మొన్నవచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక మంచి సదుద్దేశంతో మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టుతుంటే తరతరాలుగా మన ప్రాంతానికి మూసి నీరు వల్ల రైతులు పేదలు రైతు కుటుంబాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో ఇంత మంచి కార్యక్రమానికి మన ప్రాంత వారైనా వారు అర్పించాల్సింది పోయి విమర్శించడం బాధాకరమన్నారు. పదవిలో ఉన్నప్పుడుఏనాడు మూసి గురించి ఆలోచించిన పాపాన పోలేదు మా ముఖ్యమంత్రి పనులు మొదలు పెడుతుంటే తట్టుకోలేక అవినీతి గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు



వల్లించినట్లు ఉందన్నారు. మూసి కాలువ ప్రక్షాళన కొరకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలు సిఎం రేవంత్‌రెడ్డిని ఒప్పించి ప్రక్షాళన చేయడానికి పనులు మొదలు పెడుతుంటే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా ప్రజలను ప్రజల ఉద్దేశాలను గమనించాల్సిందిగా వారు సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్రి రాజరత్నం, మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య, బూరుగు శ్రీను, మాజీ ఎంపిటిసి దార బిక్షం, చింత వెంకటనర్స్, జిల్లా యువజన కా ంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, రవీందర్‌రెడ్డి, ఆకుల కృష్ణ, ఊట్కూరి శ్రీను, వెంకన్న, ఐతగోని సైదులుగౌడ్, మైనం అంబేద్కర్, అనంతుల బాలరాజు, గణేష్, ప్రశాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్జీఎస్ నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులుగా లాలునాయక్, రమేష్ నాయక్



**పెద్దవూర, నవంబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అద్యక్ష, కార్యదర్శులుగా రమావత్ లాలు నాయక్, రమావత్ రమేష్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈనెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భావ సభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీరావత్ రవి నాయక్, రాష్ట్ర కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమావత్ జవహార్ నాయక్ కలిసి వారిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై అనునిత్యం అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కాక ఇప్పటికి గిరిజనులు పేదరికంలోనే ఉన్నారని అన్నారు. మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# స్వయం సహాయక సంఘాలకు నాటుకోడి పిల్లల పంపిణీ

**కట్టంగూర్,నవంబర్ 11,ప్రభాతవార్త** ఇందిర మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహయక సంఘాల మహిళలకు నాటుకోడి పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఐటిపాముల, బొల్లెపల్లి, ఈదులూరు, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, పరడా గ్రామాలకు సంబంధించిన మహిళలకు 1000 కోడి పిల్లలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళలందరూ నాటు కోడి పిల్లలు పెంచడం ద్వారా ఆయా కుటుంబాలకు మంచి పౌష్టికాహారం అందుతుందని, దీని ద్వారా చికెన్ ద్వారా వచ్చే జబ్బులను అరికట్టవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, ఎపిఎం కస్పరాజు సైదులు, సిసిలు కారింగు శంకర్, వెంకన్న, మల్లీశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తలూరి ఇందిర, శాంతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు ఉద్యోగులకు మేఘా హెల్త్ క్యాంప్

## సిబ్బంది సంక్షేమం కొరకు కృషి జిల్లా ఎస్పి పోలీస్ సిబ్బంది, అదికారులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ ॥** పోలీస్ అధికారులు,సిబ్బంది యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో మెడికవర్,అపోలో,ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సురక్ష వివిధ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాల్నయలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి నిపుణులైన నివిగి వైద్యులతో సుమారు 1000 మంది సిబ్బందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు తగు సూచనలు, సలహాలు మరియు కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారం తో మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి విది నిర్వహణలో ఒత్తిడి కారణంగా సమయానికి ఆహారం నిద్ర లేకపోవడం వలన అనేక రకాల ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుందనీ అన్నారు.ముఖ్యంగా సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలనీ అన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణే కాకుండా సిబ్బంది వారి సంక్షేమం కొరకు ఉచిత హెల్త్ క్యాంపు లు నిరహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు వైద్యుల సలహాలను పాటించాలని సూచించారు. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు సహకరించిన మెడికల్ హాస్పిటల్ వైద్యులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిర్యాలగూడ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, మెడికవర్ కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీధర్, అపోలో డాక్టర్ సల్మాన్, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్,ఐ.యం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, సురక్ష హాస్పిటల్ డాక్టర్ రమేష్, డి.సి.హెచ్.యస్ డాక్టర్ మాతృ, విశ్వ హృదయ హస్పటల్ డాక్టర్ నరహరి,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ సిఐలు రాఘవరావు, డానియల్, సైదులు, రాజశేఖర్, కొండల్ రెడ్డి, రాజు,ఆర్ఐలు సంతోష్, హరిబాబు, సురప్ప నాయుడు, ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వానకాలం ధాన్యం సేకరణలో వ్యవసాయ విస్తరణ అధికారులు చురుకైన పాత్ర పోషించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ ॥** సోమవారం ఉదయాదిత్య భవన్ లో ధాన్యం సేకరణ పై నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ ఈ ఓ లు తప్పనిసరిగా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. దాన్యం కొనుగోలును ప్రతిరోజు పర్య వేక్షించాలని, ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులకు సహకరించాలని, నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఇటు రైతులను, అటు కేంద్రం నిర్వాహకులను అప్రమత్తం చేయడమే కాకుండా ,టార్పాలిన్లు, తూకం యంత్రాలు, అన్ని సిద్ధంగా ఉండేలా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, ధాన్యం సేకరణ పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె తెలిపారు.సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన క్యాలిపర్స్ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. అదరపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకు తదితరులు హాజరయ్యారు

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం జైహిందర్



**కొండమల్లేపల్లి,నవంబర్ ॥ ప్రభాతవార్త:**విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడిని కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ టిఎస్ పిఎఫ్ దేవరకొండ డివిజన్ తీవ్రంగా ఖండిస్తున్నామని దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో కఠిన శిక్షలు విధించాలని జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ జైన్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్ప కుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు ప్రజాసేవలో రక్షణ కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పట్టికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఉన్నదని అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి టీఎస్పీఎఫ్ దేవరకొండ డివిజన్ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నదని డివిజన్ అధ్యక్షుడు ఆర్.జైహిందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## 5లక్షల విలువ గల చెక్కును అందించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**పెద్దఅడిశర్లపల్లి (దేవరకొండ) ॥నవంబర్,ప్రభాతవార్త,** దేవరకొండ మండల పరిధిలోని బుడ్డొని తండా గ్రామానికి చెందిన నేనావత్ నర్య నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించడంతో సోమవారం నాడు వారి కుటుంబా నికి ఆదుకోవడం కోసం ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి మంజూరైన 5,00,000(ఐదు లక్షల రూపాయలు) విలువ గల చెక్కును బాధిత కుటుంబానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అందజేశారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, శితిద్బి చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శీరందాస్ కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసి సీత్య నాయక్,మాజి సర్పంచ్ ఆంజయ్య,నాయకులు మోహన్,ఉప సర్పంచ్ మహేందర్ నాయక్, యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# శుభాకార్యాలలో పాల్గొన్న మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

*కొండమల్లేపల్లి నవంబర్ 11 ప్రభాతవార్త :*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుర్రపు తండ గ్రామ పంచాయతీకి చెందిన రామావత్ బిచ్చు స్వాతిల కుమార్తె తేజశ్రీ నూతన పట్టు వస్త్రా లంకరణ మహోత్సవ వేడుక కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

## కాంగ్రెస్ ఎన్నికల ముందు వివో ఏ లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

## సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమ

**నల్గొండ నవంబర్॥ ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో వివోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, వివో ఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 20వేల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 48 గంటల కలెక్టరేట్ ధర్నాలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్ గా ఉన్నారని అందుకోసం వెంటనే వి ఓ ఏ ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి ఇవ్వవలసిన 3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వివో ఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, వివో ఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది వి ఓ ఏ లకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివో లందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివో ఏల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమా లకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, వివో ఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య, పొడిచేటి సులోచన, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు జిల్లా లలిత, ఎం మంగమ్మ, ఆర్ బాలకృష్ణ ,అహల్య, నాగమణి, పిపద్మావతి,ఏ పాపయ్య, సువర్ణ, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**అడ్డగూడూరు, ప్రభాత వార్త:**

మండలంలోని డీ.రేపాక గ్రామంలో ఐకెపి ధాన్యంను కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, ట్రక్ షీట్, రైతుల వివరాలను పరిశీలించారు. తేమశాతం వచ్చిన ధాన్యం తూకం వెయ్యాలని, తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను, తహశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి వి.కృష్ణమూర్తి, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, మండల వ్యవసాయ అధికారి పాండురంగా చారి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వైకల్య రకాల కోడ్ లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని వెంటనే మార్చాలి ..

**కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ కు వినతి భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని పరి పాలన అధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని,కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్ 1 ఫారంలో 13వ నెంబర్ కలామ్ లో మీరు దివ్యంగులా అని అడిగారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 21రకాల వైకాల్యలను గుర్తించింది. సర్వే పత్రంలోని కలామ్ 13 లో కోడ్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యేకంగా ఇచ్చిన హ్యాండ్ బుక్ లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు సమగ్రంగా లేవు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకరం అని సమగ్ర కుటుంబ సర్వేలో 21రకాల వైకాల్యలను గుర్తించకుండా వికలాంగులను మోసం చేస్తున్నారని కులాలకు, సకలాంగులకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వలేదనిప్రశ్నించారు. మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విషయంలో గత ప్రభుత్వం బాటలోనే నడుస్తుందని రాష్ట్ర ప్రభుత్వమే వికలాంగుల పట్ల వివక్షత చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తు..21రకాల వెలఖ్యలను సేకరించకుండా సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, ఉపాధ్యక్షులు పిట్ట శ్యాంసుందర్, నాయకులు రాంపల్లి వెంకటేష్, కొంపెల్లి చంద్రమోళి,చంద్రయ్య, పాల్గొన్నారు.



# మూసి ప్రక్షాళనకు బిఆర్ఎస్ వ్యతిరేకం కాదు

**బీబీనగర్ నవంబర్ 11 ప్రభాతవార్త :**

మూసి ప్రక్షాళనకు కు బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని మూసి ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రచమల్ల శ్రీనివాసులు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గత పది సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఏ గ్రామానికి వెళ్ళిన కనిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఏ ఒక్క హామీ నెరవేరలేదు అని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడం కోసమే మూసి సుందరీకరణ చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ మూసి సుందరీకరణకు వ్యతిరేకం కాదని మూసి ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను ఇబ్బందులు పెడితే మాత్రం ఊరుకోమంటూ హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మూసి రివర్ ఫ్రంట్ బోర్డ్ ఏర్పాటు చేసి చైర్మన్ గా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని నియమించి ఎస్టిపిలు, గ్రీనరీ తదితర పనులు చేపట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే మూసీ ప్రక్షాళన మొదలుపెట్టి మురుగునీరు శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలోనే మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బునాది గాని కాల్వ మరవతలు పూర్తిచేసుకుని మండల వ్యాప్తంగా రైతులకు నీరు అందించమని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం రైతులకు ఇబ్బంది కలగకుండా బునాది గాని కాలువలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత నిధులతో గుర్రపు డెక్క ఆకును తొలగించి రైతులకు నీరు అందించడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రైతులు ఆరుగాలపాటు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. రైతు సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు అధికారం ఉందని అహంకార పూరిత మాటలు మాట్లాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి, నాయకులు మంచాల రవి కుమార్, కొలను దేవేందర్ రెడ్డి, ఆల్వ మోహన్ రెడ్డి, గుంటుపల్లి లక్ష్మీనారాయణ, జక్కి నగేష్, శ్రీనివాస్ రెడ్డి, పంజాల రామారావు, మిట్టు పాల్గొన్నారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

**మోత్కూర్ నవంబర్ 11 ప్రభాతవార్త.**

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో 1994 95 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమయంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు పూర్వ విద్యార్థులందరూ ఒక ర్యాలీగా హైస్కూల్ ఆవరణ చేరుకొని గత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒక నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు హైస్కూల్ ఆవరణలో సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు ఆనాడు వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి దూదిమట్ల సోమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షులు బుంగపట్ల యాకయ్య కార్యదర్శి హైమావతి మరియు పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు



## భువనగిరి వార్త

# ఘనంగా జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు

**బీబీనగర్ నవంబర్ 11 ప్రభాతవార్త:**

మండలంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక డిగ్రీ కళాశాలలో సోమవారం భారత ప్రథమ



విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా




నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం లో ముందుగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లు ఉత్సాహంగా మోలానా అబుల్ కలాం దేశానికి చేసిన సేవాలు, అక్షరస్యత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఎన్ఎస్ఎస్ విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నిరూప, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.శ్రీలత అభిన ందించారు. ఈ కార్యక్రమం లో డా.అరుణ, డా.రమాదేవి, డా.బి.శ్రీలత, ప్రతిభ అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జనావాసాల నుండి డంపింగ్ యార్డ్ ను తరలించాలి

**బీబీనగర్ నవంబర్ 11 ప్రభాతవార్త:**

బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని లిప్రసి కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దగ్గర ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను ఇతర ప్రాంతానికి మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లెప్రసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉండడంతో గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తా చెదారంతో పాటు ఎయిమ్స్ హాస్పిటల్ చెత్తాచెదారాన్ని తీసుకొచ్చి పడేయడంతో లెప్రసీ కాలనీలో నివాసముంటున్న ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారు. డంపింగ్ యార్డ్ ను జనావాసాలకు దూరంగా ఇతర ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఒవల్దాస్ సతీష్, నాయకులు మంద కిరణ్, ఒవల్దాస్ శ్రవణ్, మామిడి లక్ష్మణ్, పందుల నితిన్, ఎల్లమ్మ, సీతమ్మ, కిషన్, బాలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

### -మరో రెండు రోజుల్లో టోకెన్ విధానం అమలు
### -జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

*మిర్యాలగూడ, నవంబర్ 11 (ప్రభాతవార్త)*

రైతులు మిల్లుల వద్దకు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ సమక్షంలోసివిల్‌సప్లయ్ మార్కెటింగ్‌శాఖ రెవిన్యూ అధికారులు, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నేతలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.మిర్యాలగూడ డివిజన్‌లో ఒకటి రెండు మండలాలు మినహా మిగతా మండలాల్లో 20శాతం కోతలు మాత్రమే పూర్తయినట్లు, ముందు కోతలుముమ్మరమైతే ధాన్యం రాక పెరుగుతుందన్నారు. కాబట్టి మిల్లర్లు రైతులకు అసౌకర్యం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు ఏర్పడకుండా బుధవారం నుండి టోకెన్ విధానం అవలంభించనున్నట్లు తెలిపారు. ధాన్యం



కొనుగోలులో మిల్లర్లు రైతులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు,రూరల్ సిఐ వీరబాబు, ఎడిఏ దేవ్‌సింగ్, తహశీల్దార్లు హరిబాబు, కోటేశ్వరి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), బండారు కుశలయ్య, ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశం,గ్రేడ్-2 కార్యదర్శి రఘుపతిరెడ్డి, మార్కెట్ సహాయకార్యదర్శి బాలకొట్టి మధుబాబుగౌడ్, మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, ఎఇఒలు షఫీ, రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

# కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

### -ఎఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్

*మిర్యాలగూడ, నవంబర్ 11 (ప్రభాతవార్త)*




పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయని, అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోదీ సర్కార్‌కబంధ హస్తాల్లో ఉన్నాయని ఎఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ అన్నారు. సోమవారం ఎఐటియూసి నల్లగొండ జిల్లా శిక్షణా తరగతులుపట్టణంలోని కలింఫంక్షన్‌హాల్‌లో ఎఐటియూసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు మారినప్పటికీ కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడి పెరిగిపోతుందన్నారు.ఈ శిక్షణా తరగతుల్లో ఎఐటియూసి చరిత్ర, కార్మిక చట్టాలు అనే అంశంపై బోధించారు. 1920లో ఆవిర్భావించిన ఎఐటియూసి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరగని పాత్ర పోషించిందని, సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది మొదట ఎఐటియూసి అన్నారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని, కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల కింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి



దాపురించిందన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లోపనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమరశీల పోరాటలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటలకు సిద్ధం కావాలని, కార్మిక వర్గంనిర్వహించే పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, అదుపు చేయడంలో పాలకులు పూర్తిగావిఫలమయ్యారన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వచ్చిన హామీలుఅమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియూసి ఉపాధ్యక్షులు కెవిఎన్‌రెడ్డి, పానం వెంకట్రావ్, సహాయ కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు, జిల్లాయాదయ్య, డి.లింగానాయక్, వల్లపట్ల వెంకన్న, శాంతాబాయి, డి.రాణి, సుజీత, వనజ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ ఎగవేతకు ప్రభుత్వం కుట్ర

### -రైతుబంధుసమితి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 11 (ప్రభాతవార్త)*



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలైన ఐకెపి, ఫ్యాక్స్‌లలో విక్రయించిన ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తాననడం రైతులపై ప్రభుత్వంకపట ప్రేమ నటిస్తుందని, దానికి నిదర్శనమని బీఆరెస జిల్లా నాయకులు, రైతుబంధుసమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిఅన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి, అవంతీపురంలోని పలు రైస్‌మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిరైతులతో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఆయకట్టు కింద సాగు చేసిన వానాకాలం సన్న రకం ధాన్యాన్ని మిల్లుల్లో విక్రయించినప్పటికీబోనస్ వర్తింపజేయాలని, పెట్టుబడి వ్యయం పెరిగినందున రైతులకు బోనస్ అందిస్తే కొంత ఉపశమనం ఉంటుందన్నారు. గత వానకాలంసీజన్‌లో సన్న రకం ధాన్యానికి రూ.2600, 2700 ధర వెల్లిస్తే ప్రస్తుతం రూ.2200కు మాత్రమే మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని, దానికి తోడురైతులకు ఇప్పటి వరకు పెట్టుబడి సాయం కింద నుండి రైతుబంధు పథకం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తేమశాతం కారణంగామిల్లర్లు రైతులను దగా చేస్తున్నారన్ని, మంత్రులు తక్షణమే స్పందించి ముఖ్యమంత్రిని ఒప్పించి రైతులకు న్యాయం జరిగేలాచూడాలన్నారు.

## సర్వే పనుల్లో వేగం పెంచండి

*.త్రిపురారం. ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక,ఆర్థిక, ఉపాధి, రాజకీయ,కుల గణన సమగ్ర సర్వేను నిర్ణీత సమయంలో గా పూర్తి చేసేందుకు సర్వే పనుల్లో వేగం పెంచాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి, మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. సర్వే పనుల పరిశీలనలో భాగంగా సోమవారం మండలంలోని పెద్దదేవులపల్లి, బాబు సాయి పేట గ్రామాలను సందర్శించి సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు, సర్వే పొరానలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్యు మరేటర్లకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పలు సమస్యలను , సందేహాలను నివృత్తి చేశారు.ఎ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో గల13,294 గృహాలకు గాను ప్రస్తుతం2,818 గృహాల సర్వే పూర్తయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి,ఎంఈఓ రమావత్ రవి నాయక్, ఏఎస్ ఓ దీపా రెడ్డి తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని బొర్రాయి పాలెం, అప్పలమ్మ గూడెం, దొంక తండా, అంజనపల్లి తదితర గ్రామాలలో జరుగుతున్న సర్వే పనులను తహసీల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు.




## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

### ఎస్ఐ హరికృష్ణ

*మిర్యాలగూడ, నవంబర్ 11 (ప్రభాతవార్త)*



మిర్యాలగూడ నియోజ కవంలోని దామరచర్ల మండల o వాడపల్లి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా పి.హరికృష్ణ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఇరుగు రవి బదిలీపై వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లాకేంద్రంలో విఆర్‌లో ఉన్న హరికృష్ణ బదిలీపై వాడపల్లి స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది మర్యాద పూర్వకంగాస్వాగతం పలికి, అభినందలు తెలిపారు. అందరి సహకారంతో మండలంలో శాంతిభద్రతల పర్యవేక్షణ కట్టుదిట్టంగా చేపడుతానన్నారు.

## రైస్ మిల్లుల వద్ద పోలీస్ బందోబస్తు

### -జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్

*మిర్యాలగూడ, నవంబర్ 11 (ప్రభాతవార్త)*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని సుమారు 110 రైస్ మిల్లుల వద్ద



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్‌పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి మిల్లు వద్ద సిబ్బందిని నియమించారు. కొనుగోలు విషయంలోమిల్లర్లు, దళారులు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### డి సి ఓ ప త్యా నాయక్.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రస్తుత వానాకాలం సీజన్ లో సన్న రకం ధాన్యం కొనుగోలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం డిసిసిబి డైరెక్టర్ దానవత్ జయరాం నాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి ల తో కలిసి పరిశీలించారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యా న్ని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్లు గాసిరాం, సైదులు, సిబ్బంది నాంపల్లి సైదయ్య తదితరులున్నారు

## ఘనంగా కార్తీక సోమవారం పూజల

*ప్రభాతవార్త;ప్రభాతవార్త,*

సూర్యాపేటకార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహసిల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంకటేశము గుప్త, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి సభ్యులు సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య,బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు,బ్రాహ్మడ్ల పల్లి సంతోష్ కుమార్,దేవి దత్తు ,కర్నాటి సూర్య కళ, భక్తులు దేవరశెట్టి సత్యనారాయణ, యర్రమళ్ల ప్రసాద్, కర్నాటి రామమూర్తి, ఇల్లందులో జగన్మోహన్, నవీన్, నిమ్మల వెంకటేశ్వర్లు, ఒరుగంటి శ్రీనివాస్,దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ,బట్టారం వంశీకృష్ణ శర్మ ,ధరూరి కృష్ణమాచార్యులు, రామ్ నారాయణ పాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం దేనికి అడ్డు కాదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారు

**తుంగతుర్తి, నవంబర్ 11. ప్రభాతవార్త**

విద్య,వైద్యం విషయంలో అన్నా అంటే.. తానున్నా అని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ఎమ్మెల్యే మందుల సామిల్ సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడంలో ముందుంటాడు ఎమ్మెల్యే సామెల్. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి అనే నిరుపేద దళిత బిడ్డ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించింది. డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ లో ప్రతిభ కనబరిచి కామినేని దంత వైద్య కళాశాలలో బిడిఎస్ సీటు సాధించారు. కానీ కాలేజీ ఫీజు కట్టలేని ఆ..నిరుపేద బిడ్డ కు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారడంతో సీటు వదులుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ పట్టు వదలక, చదువుపై ఉన్న మమకారం చంపుకోలేక ఎంసెట్ పరీక్ష రాయడంతో ఈ సంవత్సరం హైదరాబాదులోని అగ్రికల్చర్ కళాశాలలో సీటు వచ్చింది. అయినప్పటికీ కాలేజీ లో హాస్టల్ ఫీజు, సెమిస్టర్ ఫీజులు ఉంటాయి కాబట్టి అట్టి ఫీజులకు ఆర్థిక సమస్యలు ఎదురవడంతో పాటు తండ్రి పెరాలసిస్ బాధితుడు కావడంతో దిక్కుతోచని



స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థిని పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా మహేశ్వరి చదువు అండగా నిలిచారు. ఆ విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కు పిలిపించి సోమవారం మహేశ్వరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కాగా తన విద్యకు సహకారం అందించిన ఎమ్మెల్యేకు మహేశ్వరి తో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు. చింతకుంట్ల వెంకన్న, వెంపటిగ్రామ శాఖ అధ్యక్షుడు స్వర్గం నరసయ్య, తదితరులు ఉన్నారు

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**మోతె.. నవంబర్11, ప్రభాత వార్త..**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపిఎం వెంకయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**. సూర్యాపేట నవంబర్ 11 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ సమావేశ మందిరంలో భారతరత్న పురస్కార గ్రహీత కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 జయంతి వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.. కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పలుమార్పులు తెచ్చిన మహానీయుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ను వారు చేసిన సేవలను కలెక్టర్ కొనియాడారు. ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డి ఎఫ్ ఓ



సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి జి డి వో శంకర్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ ,పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు, మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బుడా సాహెబ్ సెక్రటరీ షేక్ జాఫర్ సభ్యులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**మోతె.. నవంబర్11, ప్రభాత వార్త.**

.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర ను పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బీక్య తండా ,తుమ్మగూడెం , గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది.

**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త.**

కోడంగల్ తహశీల్దార్ మీద జరిగిన దాడికి నిరసనగా తిరుమలగిరి తహశీల్దార్ కార్యాలయములో ని సిబ్బంది. నిరసన వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ బి. హరి ప్రసాద్ డిప్యూటీ తహశీల్దార్ జాన్ మహమ్మద్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు



# శ్రీ శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**..నూతనకల్.. నవంబర్ 11 ప్రభాతవార్త..**



మండల కేంద్రంలోని శ్రీ శ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప,శివ, ఆంజనేయ మాల ధారణ స్వావులు కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో స్వామివారలకు కార్తీక మాసపు ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు వేకువ జాముననే ఆలయానికి చేరుకొని స్వామి వారలకు పాలాభిషేకం, పంచామృతాభిషేకాలు, పుష్పార్చన,అంగపూజ,అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు తీగల శ్రీనివాసరెడ్డి,పగిళ్ల వెంకటరెడ్డి, నాగం సుధాకర్ రెడ్డి గుణగంటి మల్లయ్య, కళ్లెం శంభారెడ్డి,,బొడ్డుపల్లి అంజయ్య, కొల్లు గంగిరెడ్డి,ముత్యం ప్రసాద్,బద్దం ప్రశాంత్ రెడ్డి,కాముని కిరణ్,కళ్లెం కృష్ణారెడ్డి, కళ్లెం మధు దేవరకొండ సాయి గడ్డం మహేష్ ఉదయ్ కిరణ్ మారగాని రమేష్ తదితర స్వాములు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లాడిసిసిబి డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు

**తుంగతుర్తి. నవంబర్ 11 ప్రభాతవార్త**



రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి.డీసీఎంఎస.డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు సోమవారం. సంగ్యం గ్రామంలో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ గారి చొరవతో ఏర్పాటుచేసిన రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని అన్నారు అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం500 బోనస్ ఇస్తుందని అన్నారు ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారుఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు. కాకులారపు బిక్షం రెడ్డి. రవీందర్ రెడ్డి. రామచంద్రు.ఎండి మజీద్ పులిగుజ్జ యాకయ్య. ఏ ఈ ఓ సృజన సి ఓ వందనం వెంకటేశ్వర్లు.యాదగిరి..ఉమేష్. మాజీ సర్పంచ్ మరగాని వెంకటయ్య ఎంపిటిసి కలకుట్ల ఎలేజర్ గౌతమ్ రెడ్డి కలకోట్ల మల్లేష్. మాజీ ఉపసర్పంచ్ లింగయ్య.కాకులారపు మధుసూదన్ రెడ్డి. మోడం ఉపేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# మోలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**.... తుంగతుర్తి.నవంబర్ 11. ప్రభాతవార్త**

భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ మోలానా అబుల్ కలామ్ ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు విద్యలో రాణించి మేధావి వర్గంగా తయారు కావాలని మైనారిటీ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మైనారిటీ కళాశాలలో డాక్టర్ మోలానా అబుల్ కలాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోలానా అబుల్ కలాం ఆజాద్ భారత రాజకీయ రంగంలో మహోన్నత వ్యక్తి అని ఉర్దూ సాహిత్య రంగాల్లో పండితుడిగా పేరుగాంచాడని అన్నారు అలాంటి గొప్ప భావాలు కలిగిన ఆజాద్ జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అబ్దుల్ ఆహాద్. మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్. అధ్యాపకులు రాంబాబు. రవి. లక్ష్మణ్. భాస్కర్. శ్యామలత. సిరాజ్. భాను. జబీనా తదితరులు పాల్గొన్నారు



# టి యు టి ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా దామెర

**తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త.**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఆదివారం నాడు జరిగిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(గిగిగిసీ) రాష్ట్ర శాఖ ఎన్నికలలో తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న దామెర శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సంర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మండలం లోని ఉపాధ్యాయులు ఈయన రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైనందుకు మండలంలోని ఉపాధ్యాయులు వారికి అభినందించారు శుభాకాంక్షలు తెలిపారు. దామర శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ ఈ ఉపాధ్యానికి సమస్య వచ్చిన వెన్నంటే ఉండాలని ఆయన తెలిపారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

తుర్కపల్లి ,నవంబర్ 11 ప్రభాతవార్త

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే జిల్లా యంత్రాంగం, అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నారని అన్నారు. ఎన్యుమరేటర్స్ ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహించే సమయంలో ఇంటిలో ఉన్నవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, ధరణి పాస్ పుస్తకం ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. లేని పక్షాన అధికారులకు ఆలస్యము, ఇబ్బంది కలుగుతుందని అన్నారు. సర్వేలో పొందుపరిచిన



అంశాలను ప్రతి కుటుంబ సభ్యుడు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ ,తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఆర్ఐలు జహంగీర్, రామారావు, ఏఎస్ఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి శైలజ, పాల్గొన్నారు

## వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త

అనకాపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం వాసాలమర్రి గ్రామదేవతల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద పలుగుల మైసమ్మ తల్లి దేవాలయం విషయమై యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, సిఐ కొండలరావు, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని కులాల వారీగా కులానికి ఇద్దరు చొప్పున ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కులమత భేదం లేకుండా అందరూ సమానమేనని అన్నారు. ఎవరైనా సరే



చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అందరూ సమిష్టిగా ఉండి గ్రామ దేవతల దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## బీసీ కుల గణన పై కాంగ్రెస్ కు స్పష్టత లేదు

ఆలేరు నవంబర్ 11 ప్రభాతవార్త

బీసీ కుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వంకు స్పష్టత లేదు అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శించారు.సోమవారం పట్టణ కేంద్రం లో స్థానిక రహదారి బంగ్లా లో విలేకర్ల సమావేశం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ లు 6 గ్యారంటీ లు ఎక్కడ అమలు చేస్తున్నారని చెప్పాలన్నారు. రైతు రుణమాఫీపై వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి కి ఎంతమందికి రుణమాఫీ చేశారని అవగాహన లేదని, సరైన స్పష్టత లేకుండా మాట్లాడుతున్నారని, మూసి పునర్జీవం మూసి ప్రక్షాళన ఏ ఒక్కటి సంపూర్ణ పాలన చేస్తే లేరని , బీసీ కుల గణన సమగ్ర కుటుంబ సర్వే తో ప్రజలు భయాందోళనల గురవుతున్నారని, 60 రోజుల కుటుంబ సర్వే ఏంటి అని మండిపడ్డారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే ప్రజలంతా ఇంటి వద్ద ఉండి



పండుగ వాతావరణంలా సర్వేకు సహకరించి ఒక్క రోజు చేపట్టిన ఘనత కెసిఆర్ దే అని,తెలిపారు. బీసీ కులగణనలో ముస్లిం, సంచార జాతుల వారిని ఏ పరిగణలోకి తెస్తారని ,స్పష్టత లేదని, ఎలాంటి ఉపయోగం లేకుండా సర్వేలు చేస్తున్నారని ఆరోపణ చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ కొరకుప్పుల కృష్ణయ్య, కోటగిరి పాండరి, కటకం బాలరాజు,ఎండీ జమాల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో కంప్యూటర్ ప్రధానం

....ఆలేరు నవంబర్ 11 ప్రభాతవార్త

మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే సోమవారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి యూనిట్ కి కంప్యూటర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కొండ్రాజు వెంకట్రాజు మాట్లాడుతూ మేము సైతం సమాజానికి ఏదో విధంగా తోడ్పడాలనే ఉద్దేశంతో ఒకే రకమైనటువంటి మైండ్ సెట్ కలిగిన 21 మంది తో పేదవారికి సేవ చేయాలనే ఉద్దేశంతో మేము సైతం అనే స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించడం జరిగిందని, దానిలో మొదటగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంప్యూటర్ ప్రదానం చేయడం జరిగిందని . ఈ సంస్థలో ప్రతి గ్రామం నుండి సభ్యులు ఉన్నారని ఆయా గ్రామాల్లో విద్యార్థులకు



సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే ఇతోదికంగా సహాయం చేయడానికి ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ బృందం కూళ్ల నరసింహులు, తుంగ కుమార్, చిక్క శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఆర్ సైదులు, పసుపులేటి నరేంద్ర స్వామి, పంగ మేఘరాజు, మల్లేశం, హేమలత, రాధిక, రోహిణి, సుజారాణి, కవిత సి ఆర్ పి తిరుపతి పాల్గొన్నారు

## భరత నాట్యంలో రాణిస్తున్న చిన్నారి

మఠంపల్లి నవంబర్, 11 ప్రభాతవార్త



మండలంలోని నాగార్జున సిమెంట్స్ పాఠశాలలో ఫస్ట్ క్లాస్ చదువు తున్న భూమా సోహిత రెడ్డి భరతనాట్యంలో రాణిస్తుంది. సోమ వారం మేళచెరువు శివాలయంలో ఇచ్చిన ప్రదర్శన చూప రులను ఆకట్టుకుంది.ఈ విషయమై పరిశ్రమ అధికారిగా పని చేస్తున్న సోహిత తండ్రి భూమా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో భరతనాట్యం ప్రదర్శిస్తుందని, ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో భరతనాట్యం చేసి పలువురి మన్ననలు పొందినట్లు తెలిపారు

## డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదసు

పాలకవీడు: ప్రభాతవార్త: నవంబర్ 11:

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు హుజూర్నగర్ సి.ఐ చరమందరాజు గారు, పాలకీడు శ్రీ. లక్ష్మీ నరసయ్య గారు జానపహాడ్ లో సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందం తో ప్రజల కు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. హుజూర్నగర్ సి.ఐ చరమందరాజు గారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, తిగిలీ కార్డ్ వివరాలు, వీగిశ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. పాలకీడు శ్రీ. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దిశ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.





## ప్రయాణిస్తున్న కారులో ఆకస్మికంగా మంటలు

రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త



రాజాపేట మండలం పారుపల్లి వాగు సమీపంలో సోమవారం కారులో ఆకస్మికగా మంటలు రావడంతో మంటల్లో కారు పూర్తిగా దగ్దమైంది. రాజాపేట నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న సందర్భంలో పారుపల్లి వాగు వద్ద రోడ్డుపై అకస్మాత్తుగా కారు ఆగిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు పరిశీలి చేందుకు కారు దిగిన సమయంలో కారులో మంటలు వచ్చి పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనలలో ఇలాంటి ప్రాణ నష్టం జరగలేదు

## సర్వేయరు లేక ఇబ్బందులు పడుతున్న రాజపేట రైతులు.

రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉండడంతో రాజపేట మండలంలోని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత గత కాలం నుండి ఇన్చార్జి సర్వేయర్లు రాకపోవడం, బదిలీపై వచ్చిన సర్వేయర్లు సెలవులు పెట్టడం లాంటి కారణాలతో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోలేక పోతున్నారు. దీంతో లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తడం, గొడవలు కావడం, పగలు పెరిగిపోవడం లాంటి పరిస్థితులకు దారితీస్తున్నాయి. కొందరు రైతులు మాత్రం కేసులను కూడా ఎదుర్కొంటున్నారు. వెంటనే సర్వేయర్ ను నియమించాలని పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. సర్వేయర్ ను నియమించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిత్యం అనేకమంది రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిపోతూ ఉండడం విశేషం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి ప్రవీణ్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, సముద్రాల వెంకటేష్, చాడ కరుణాకర్ రెడ్డి, ఏఈఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్

తుర్కపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గుల్లని బాలయ్య మరణించడంతో ఆయన మృతదేహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత మృతుని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు నవంబర్ 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీస్వయంభు శివ లింగమునకు మహాన్యాస పూర్వక ఏకాదశ రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు అత యంత వైభవంగా జరిగాయి. మఠంపల్లికి చెందిన దాక్షాయణి నాట్యాలయం వారి భరతనాట్య కార్యక్రమాలను తహసిల్దార్ జ్యోతి ప్రారంభించారు. మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఎస్ఐ పరమే ష్ ప్రారంభించారు. అన్న ప్రసాద వితరణ దాతలు పందిళ్లపల్లి నర్సి ంహారెడ్డి, కర్పూరపు పున్నారెడ్డి దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జ ల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సి ంహారావు, కమతం శ్రీనివాసరావు, కర్నాటి సత్యనారాయణరెడ్డి, చాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, పందిరి నాగిరెడ్డి, చినపంగు చినబాబు, ఉన్నూ రు వెంకటేశ్వర్లు, పసుపులేటి శంభయ్య, కాకునూరు భాస్కర్‌రెడ్డి, గజ్జల శంకరరెడ్డి, నాగెళ్ల సత్య నారాయణరెడ్డి, కొప్పురావూరి పూర్ణచ ంద్రరావు, కూన్‌రెడ్డి కొం డారెడ్డి, లంకెల నర్సి ంహారె డ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

*నేరేడుచర్ల నవంబర్ 11 (ప్రభాతవార్త)*

కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలోని శివాలయాలు హర హర శంభో శంకర నినాదాలతో భక్తులతో కిటకిటలాడాయి, మహిళలు వేకువజామునే పుణ్యస్నానాలు చేసి ఆలయాలకు చేరుకొని దీపాలు వెలిగించి దర్శించుకున్నారు, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, మండలంలోని సోమప్పదేవాలయం, దర్శించర్ల లోని శివాలయంలో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, ఇరువంటి శ్రీనివాస శాస్త్రిల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు రుద్రాభిషేకాలు నిర్వహించారు, పట్టణము మండలం నుండే కాకుండా పరిసర ప్రాంత మండలాల నుండి భక్తులు రావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి, అయ ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు, ఆలయ కమిటీల చైర్మన్లు రాచకొండ రామకోటేశ్వరరావు చిత్త నూరి సత్యనారాయణ భక్తులకు కావాల్సి న ఏర్పాట్లను పర్యవేక్షించారు



# రెండవ విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలి

*నేరేడుచర్ల నవంబర్ 11..*

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత బంధు జిల్లా సాధన కమిటీ నాయకుడు పల్లెపంగ నాగరాజు డిమాండ్ చేశారు ఆయన సోమవారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొసీడింగ్స్ వచ్చిన దళిత బంధు లబ్ధిదారులకు వెంటనే గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు, గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు రెండవ ఫేజ్ లో నేరేడు చెర్ల మండల పరిధిలో 116 మంది దళిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చిన వారందరికీ గ్రౌండ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు, ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా గ్రామసభలు వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సభ నిర్వహించి ప్రతి ఒక్కరికి ప్రొసీడింగు అందజేయడం జరిగిందని అన్నారు, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల చొప్పున నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని, ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన ప్రక్రియ వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేసి నిరుపేద దళితులను ఆదుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు లంకెపల్లి నాగార్జున, లకమల్ల రవీందర్, వాడపల్లి నాగేష్, పెద్దపంగు ఎలీషా, నందిపాటి హిందూజ, మిడతపల్లి శ్రీనివాస్, మాతంగి శేఖర్, ఆరె చిన్న సైదులు, ఒగ్గు వీరబాబు, కంకణాల రాంబాబు, లకమల్ల నాగరాజు దళిత బంధు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# జైపాల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ను పరామర్శించిన మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్11, ప్రభాతవార్త:*

నియోజకవర్గంలో పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేస్తున్న జైపాల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సామల జైపాల్ రెడ్డి ని హుజూర్‌నగర్ మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి పరామర్శించారు. సామల జైపాల్ రెడ్డి తండ్రి సామల సైదిరెడ్డి ఇటీవల అనారోగ్యాకారణాలతో ఇటీవల మృతి చెందాడు. సోమవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో ని జైపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంధర్భంగా హుజూర్ నగర్ నియోజకర్గంలో జైపాల్ రెడ్డి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరంసామల సైదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శంభిరెడ్డి, కొప్పుల కోటిరెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, సారెడ్డి భాస్కర్ రెడ్డి, అన్నెం కొండారెడ్డి, కుందూరుకోటిరెడ్డి, సామల బ్రహ్మ రెడ్డి, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీనివాస్ రెడ్డి, చడపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 11*

హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని విద్యాసంస్థల్లో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకొని సోమవారం జాతీయ విద్యా దినోత్స వం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జక్కుల రమేష్ మాట్లాడుతూ "మోలానా అబుల కలాం ఆజాద్ స్వతంత్ర భారతదేశ విద్యా శాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలు చేసి భారతదేశంలో విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రపంచాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే" అని విద్యార్థులకు తెలియజేస్తూ అబుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ శి.శిరీష.. లక్ష్మణ్ రాజు, శి. అమూల్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు




# హుజూర్ నగర్ వార్త

# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి అమానుషం

**- జిల్లా పంచాయితీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు**

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

జిల్లా అధికారిగా విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంక టరెడ్డిలపై కొంత మందిరైతుల పేరుతో దాడి చేసిన సంఘటన అమానుషమని దాడిని ఖండిస్తు న్నామని జిల్లా పంచాయితీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తారని ప్రభుత వ్ంపై నిరసన తెలిపే అధికారం ఉన్న అధికారులపై దాడి చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పి ంచాల్సి ఉందని అన్నారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర యలు తీసుకొని ఎడల నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



# రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార తెలంగాణ కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యశర్మ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని రామకృష్ణమఠంలో రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ కమిటి సమావేశం ఆదివారం నిర్వహ ించారు. ఈ సందర్భంగా హుజూ ర్‌నగర్ పట్టణానికి చెందిన రామకృష్ణ సేవా సమితి సెక్రటరీగా పని చేస్తున్న దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మను రామకృష్ణ, వివేకానంద భావ ప్రచార పరిషత్ తెల ంగాణ కమిటి రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నుకోవడ ం జరిగింది. ఆయన ఎన్నిక పట్ల పట్టణ రామకృష్ణ సేవా సమితి నాయకులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# విద్యాభివృద్ధికి అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 11 ప్రభాతవార్త*

స్వతంత్ర భారతదేశంలో మొదటి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివని మౌలానా రహీం, ప్రిన్సిపాల్ రహనాబేగంలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల బాలికల పాఠశాలలో జాతీయ విద్యాదినోత్స వం సందర్భంగా మాజీ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చి త్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాత ంత్ర పోరాటంలో పాలొ ్గనడమే కాకుండా దేశంలో విద్యాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయనదన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహిం చిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, నాయకులు అజీజ్‌పాషా, కోడి ఉపేందర్, అనీఫ్, ఉపాధ్యాయినిలు ఫర్హత్, సబిత, న స్రత్, విద్యార్థినిలు, స్థానికులు పాల్గొన్నారు.



# ఎఐటియుసి జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, నవంబర్ 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ లో నేటి నుంచి జరుగుతున్న ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ...కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే భారతదేశ తొలి కార్మిక సంఘం ఎఐటియుసి అని, ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో జరుగుతున్నాయని, ఈ శిక్షణ తరగతులకు వచ్చే ప్రతినిధుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయన తెలిపారు. మంగళవారం జెండావిష్కరణ అనంతరం క్లాసులు ప్రారంభిస్తారని, ఈ శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్, ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ




కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మరియు జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరెటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లిశంకర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, సివిల్ సప్లై జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొందూరి వెంకటేష్, ఎండీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు

# మిల్లర్లతో కుమ్మక్కై రైతుల పొట్ట కొడుతున్న దళారులు

*చౌటుప్పల్, నవంబర్ 11 ప్రభాతవార్త*

మిల్లర్లతో కుమ్మక్కై రైతుల పొట్ట కొడుతున్న దళారులని బిజెపి రాజ్యసభ సభ్యులు కే లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు మానుకొని చేతల్లో పనిచేసి చూపాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు చినుకని మల్లేశ యాదవ్ ల ఆధ్వర్యంలో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిశీలించారు. రైతు పుల్లారెడ్డి 110 బస్తాల వరి ధాన్యం సుమారు 35 రోజుల నుండి కొనుగోలు కేంద్రంలోనే ఉందని, 35 రోజులలో రెండుసార్లు మాత్రమే మాశ్చరైజేషన్ 15.9 ఉన్న కొనుగోలు చేయడం చేయడం లేదని ఆయన ఆరోపించారు. మండలలోని జై కేసారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన కొనుగోలు



కేంద్రాలలో రైతులతో మాట్లాడుతూ... రైతాంగ సమస్యలను అడిగి తెలుసుకున్నరు. అనంతరం అయన మాట్లాడుతు గత నెల రోజులుగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని, కొనుగోలు చేయడానికి చాలా కొర్రీలు పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

## సర్వే తీరును పరిశీలించిన జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ జె. శ్రీనివాస్


*మాడుగులపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :*



మాడుగులపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, మరియు కుల గణన సర్వే తీరును సోమవారం నల్లగొండ జిల్లా అదనపు (రెవిన్యూ ) కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెపాటి, స్పెషల్ ఆఫీసర్ సులోచన, మాడుగులపల్లి తహసీల్దార్ పద్మ పరిశీలించి ప్రజలనుంచి వచ్చే సమాధానాల తీరును, సందేహాలను నివృతి చేశారు. ఈ సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆర్ఐ రేణుక మొదలగు వారున్నారు.

## రోడ్లపై చెత్త ... స్తంభాలపై పిచ్చి మొక్కలు పట్టించుకునేవారెవరు?

*మాడుగులపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త :*





మండలంలోని కల్వలపాలెం గ్రామంలోని సమస్యలను పట్టించుకునే వారే లేరా.. సర్పంచ్ పదవికాలం ముగియడంతో ఉన్న పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లడంతో మూడు నెలల్లో ముగ్గురు ఇంచార్జి పంచాయతీ కార్యదర్శులు మారడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది కూడ గత ఏడు నెలలుగా జీతాలు రావడం లేదనిఆవిషయంపై మండల ఎంపిడివోను కలిసిన ఎలాంటి చర్యలు లేవని, గ్రామంలో రోడ్లపై చెత్త కుప్పలు, పిచ్చిమొక్కలతో కరెంట్ స్తంభాలు, మురుగు కాలువలు దర్శనమిస్తున్నాయని ఇప్పటికైనా గ్రామానికి రెగ్యులర్ కార్యదర్శిని నియమించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు చిట్యాల యల్లయ్య, అధికారులను కోరడం జరిగిందన్నారు.

## సర్వేను త్వరగా పూర్తి చేయాలి

*మద్దిరాల, నవంబర్ 11 ప్రభాతవార్త:*

సర్వేను త వ్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం నాడు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పోలుమల్ల, చందుపట్ల గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని ఎన్యూమరేటర్లకు సూపర్వైజరు ్ల సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి గంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలలో ఏఐవైఎఫ్ ముందం..

*నవంబర్11( ప్రభాతవార్త)*

ప్రజా పోరాటాలలో అఖిల భారత యువజన సమాఖ్య ముందంజలో ఉంటుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు ఆయన సోమవారం నేరడుచర్లలో ఏఐవైఎఫ్ సభ్యత నమోదు ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూభారతదేశంలో యువకుల కొరకు ఏర్పడిన మొట్టమొదటి యువజన సంఘం ఏఐవైఎఫ్ అని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ జనాభాలో అధిక శాతం యువకులే ఉన్నారని వారి సమర్థతను వారి నైపుణ్యాన్ని పాలకులు ఉపయోగించుకోవాలని దీంతో భారతదేశంప్రపంచ దేశాల్లో అగ్రగామిగా ఉంచవచ్చని పేర్కొన్నారు, ఈసభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ బుడిగే సతీష్ కేతవరపు హరీష్ తదితరులు పాల్గొన్నారు




# సీజ్ చేసిన మద్యాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

*చౌటుప్పల్ నవంబర్ 11 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన మద్యాన్ని ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు ఆధ్వర్యంలో సోమవారం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆబ్కారీ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఒక సంవత్సరం లో 35 కేసులకు సంబంధించి ఎక్సైజ్ శాఖ వారు సీజ్ చేసిన 75 లీటర్ల బీర్లు, 165 లీటర్ల మద్యాన్ని, మొత్తం 265 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసి, ఇంకుడు గుంతలో పారబోసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ఎక్సైజ్ ఎస్ ఐ శంకర్, ఎస్సై యాదగిరి, సిబ్బంది మహేష్, శీను, నవీన్, సందీప్, నారాయణ తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

*చౌటుప్పల్, నవంబర్ 11 ప్రభాతవార్త*



విద్యార్థుల పెండింగులో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల గాంధీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడ్ల మాలింగం అధ్యక్షతన జరిగిన సమయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యానికి మంత్రి ఉంటాడు. గాని, విద్యకు మంత్రి లేకపాయ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవు. కానీ, మూసి ప్రాజెక్టుకు మాత్రం లక్ష 50 వేల కోట్లు ఉంటాయా! విద్యార్థుల సమస్యలు అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉన్నదని ఆయన ఆరోపించారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ అమీన్ సింగ్

: *మద్దిరాల, నవంబర్ 11 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముకుందాపురం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాడు తహసీల్దార్ అమీన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నాణ్యత పరిమాణాలను తాలు, దొడ్డు వడ్లు తేమ 17శాతం ఉండే విధంగా మట్టి పెల్లలు లేకుండా చూసుకొని కాంటాలను వేగవంతం చేయాలని కాంటాలు వేసిన బస్తాలను నిల ్వ ఉండకుండా లారీలను రప్పించుకొని లోడ్లను పంపియాలని తెలపారు. దిగుమతి అయిన లారీల రైతుల వివరాలు ట్యాబ్లో నమోదు చేసి త్వరగా బిల్లులు పెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఏలాంటి అవతవకలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయని కొనుగోలు కమిటీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సీసీ రమేష్, వీవోఏ రాజేశ్వరీ, రైతులు, కొనుగోలు కమిటీ వారు పాల్గొన్నారు.



## ఘనంగా మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

***భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త :***

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఖాజీ మహల్ గర్ల్స్ హై స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు, నోటు బుక్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి ఎన్నో సేవలు అందించారని స్వాతంత్ర ఉద్యమంలో జైలుకు సైతం వెళ్లాడని, భారతరత్న అవార్డు పొంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎండి అవేష్ చిష్టి, ఎండి మాజార్, ఎండి సలావుద్దీన్, పడిగెల ప్రదీప్, వెంకట్ నర్సింగ్ నాయక్ పిట్టల బాలరాజ్, ఎండి లైక్ అహ్మద్ వడ్డీ చర్ల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## వెంకిర్యాలలో ఘనంగా సదర్

***బీబీనగర్ నవంబర్ 11 ప్రభాతవార్త:***

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్తు అలంకరణలతో డప్పు వాయిద్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కోలాహాల మధ్య నిర్వహించారు. దున్నపోతుల విన్యాసాల కోసం హైదరాబాదు తో పాటు మండలంలోని రాఘవపురం జియా పెల్లి, కొండమడుగు, తదితర గ్రామాల నుండి కూడా రైతులు తమ తమ దున్నపోతులను తీసుకొచ్చి వాటి విన్యాసాలను ప్రజలకు చూపించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చుట్ట బోయిన లడ్డు యాదవ్, రాచమల్ల శ్రీనివాసులు, చింతల శ్రీనివాసరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండూరి వెంకటేష్ గౌడ్, గండు బసవయ్య యాదవ్, మామిండ్ల కార్తీక్ యాదవ్, ఏనుగుల సుదర్శన్, సొసైటీ సభ్యులు ఆర్గనైజర్స్ కొండల్ యాదవ్, మధు యాదవ్, బబ్లు యాదవ్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

***గుండాల నవంబర్ 11 ప్రభాత వార్త.***

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని ,సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు, .గుండాల మండలంలోని కొమ్మయి పల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 275 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్ కొండబోయిన విక్రమ్ , గోపాలమిత్రలు గోవిందు, కృష్ణ ,నరేష్, శ్రీను సోమశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పైపు లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్.

***మోత్కూర్ నవంబర్ 11 ప్రభాతవార్త.***

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుండి టీ వరల్డ్ వరకు1.5 కిలోమీటర్ 300 ఎమ్ ఎమ్ డి వన్ పైప్ లైన్ నిర్మాణం పనులను మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహ రెడ్డి సోమవారం ప్రారంభించారు హై స్కూల్ నుండి ఇందిరానగర్ వరకు 4.5 కిలోమీటర్ల దూరం పైప్ లైన్ మంజూర అయిందని అందులో భాగంగా హైస్కూల్ నుండి టీ వరల్డ్ వరకు వరకు నిర్మాణ పనులను ఈరోజు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య ఏ ఈ సురేషు డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి లంకల వేణు తదితరులు పాల్గొన్నారు



## ఇమ్యునైజేషన్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

***అడ్డగూడూరు, నవంబర్ 10 ప్రభాత వార్త :***

ఇమ్యునైజేషన్ (వాక్సినేషన్) ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి డిఐఒ డాక్టర్ రామకృష్ణ అన్నారు. మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో సోమవారం ఇమ్యునైజేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సినేషన్ లక్ష్యాల సాధనలో వైద్య సిబ్బంది భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలకు వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు అందించే వ్యాక్సినేషన్ పై ప్రజలకు స్పష్టమైన సమాచారాన్ని తెలుపడంపై దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పి హెచ్ సిని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

***గుండాల నవంబర్ 11 ప్రభాత వార్త.***

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె.రామకృష్ణ గుండాల పిహెచ్ సి ని సందర్శించి, ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ



ఇమ్యునైజేషన్ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. జిల్లాలో పూర్తి వాక్సినేషన్ కవరేజ్ ను నిర్ధారించడంపై, ప్రత్యేకంగా పల్లెలు , అనుభవాలు లేని ప్రాంతాలలో చేరుకునే దిశగా ప్రచార నిర్వహించాలని ,శిశువుల, పిల్లల వాక్సినేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించాలని, ఇమ్యునైజేషన్ డేటా సమయానికి ఖచ్చితంగా నివేదించడం అత్యంత అవసరమన్నారు. వాక్సిన్ల నిల్వ నిర్వహణకు సంబంధించి సరైన కోల్డ్ చైన్ వ్యవస్థను కాపాడడం, వాక్సిన్లు ప్రభావవంతంగా ఉండేందుకు అవసరమన్నారు. ఇమ్యునైజేషన్ లక్ష్యాలను సాధించడానికి , వాక్సిన్‌తో నివారించదగిన రోగాల సంరక్షణకు సంబంధించి వ్యూహాలు ముందుకు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ హైమావతి సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

***మోత్కూర్ నవంబర్ 11 ప్రభాతవార్త.***

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రంలో ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి సభ్యత్వాన్ని గుమ్మరంగా ముందుకు తీసుకెళ్లాలని



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య సూర్యాపేట బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మోత్కూరు మున్సిపల్ ఇంచార్జ్ దీన దయాలన్నారు సోమవారం ముత్కూరులో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ మోత్కూర్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య .. అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో బూతు అధ్యక్షులు మరియు జిల్లా కమిటీ నాయకులతో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల్లో గెలుపొందాలంటే ప్రతి బూతులో తప్పనిసరిగా సభ్యతలు పూర్తి చేయించాలని భవిష్యత్తులో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక సంస్థల్లో గెలిస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి మేడబోయిన యాదగిరి పట్టణ నాయకులు చేకూరు మల్లేశం చాడ మంజుల వనం రేణుక అంజయ్య సజ్జన మనోహర్ ముత్తినేని తిరుమలేష్ కందుకూరి ప్రకాష్ గుంటి సతీష్ టంగుటూరి వెంకన్న ఎడ్ల రాములన్యపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ డిప్యుటేషన్‌లపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

***చింతపల్లి,11నవంబర్,ప్రభాతవార్త:***

చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో డిఎస్సీ 2024 ద్వారా నియామకమై ప్రియాంక ఎస్జీటి టీచర్ అక్టోబర్ 16 జాయిన్ అయ్యి 24 నుండి ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా మండలంలోని పోలేపల్లి రామ్ నగర్ పాఠశాలకు వెళుతు న్నారని, హెడ్మాస్టర్‌ను వివరణ అడుగగా, ఎలాంటి ఉత్తర్వులు లేవని చెప్పడం జరిగింది. ఆబ్సెంట్ వేసి ఎంఈవోకు రిపోర్టు పెట్టానని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా వేరే పాఠశాలకు వెళ్లి పని చేస్తున్న ప్రియాంక టీచర్ జీతం నిలుపుదల చేసి ,అలాగే ఎలాంటి ఉత్తర్వులు లేకుండా టీచరును జాయిన్ చేసుకున్న పోలేపల్లి రామ్‌నగర్ పాఠశాల హెడ్మాస్టర్‌పై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొంటూ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై 28న మండల స్థాయి ప్రజావాణిలో ,లోకాయుక్త తెలంగాణలో ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. కలెక్టర్ వినతి పత్రానికి స్పందించి దీనిపై పూర్తి విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో నెల్వలపల్లి గ్రామస్తులు గొడ్డటి మధు, పోలగోని మధు ,తదితరులు ఉన్నారు.

# ప్రజలంతా సమగ్ర సర్వే చేస్తున్న సిబ్బందికి సహకరించాలి ..

## ఎన్యుమరేటర్లు సంయమనం పాటించి సర్వేను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 11 ప్రభాతవార్త :*

ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ముందుకు కొనసాగించాలని, ప్రజలంతా సర్వేకి సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం భువనగిరి మున్సిపాలిటీలో ఎన్యూమరేటర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని విడిచిపెట్టవద్దని , అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాల సేకరణ చేయాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటి యజమానుల నుండి సమాచారాన్ని సేకరించి ఫారం లో ప్రశ్నలకు అనుగుణంగా తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఇంటి యజమానులు ఎన్యుమరేటర్లు వచ్చిన సమయంలో ఒరిజినల్ ధృవ పత్రాలు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని సూచించారు. ఎన్యుమరేటర్లకు కేటాయించిన ఇళ్లను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేష్ ,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మోలానా అబ్దుల్ కలాం ఆజాద్

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,నవంబర్ 11 ప్రభాత వార్త*

దేశ విద్యా వ్యవస్థను తీర్చి దిద్దిన మహనీయుడు మోలానా అబ్దుల్ కలాం ఆజాద్ నని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఆజాద్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలం దించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబ్దుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్ర మం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,భువనగిరి జిల్లా ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ ఇంచార్జ్ అధికారి యాదయ్య , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జైపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ జగన్ మోహన్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులువ్ పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడితే మిల్లుతోపాటు కొనుగోలు చేసిన ధాన్యం సీజ్

**. అనుగుణంగా క్రిమినల్ కేసులు**

**. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బంది కలిగించవద్దు**

*వేములపల్లి ప్రభాతవార్త నవంబర్ 11*

ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువ రేటుకు ధాన్యం కొనుగోలు చేసిన మిల్లులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో గల మహర్షి రైస్ ఇండస్ట్రీలో రైతుల ఫిర్యాదు మేరకు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిల్లులో ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి మహర్షి మిల్లుకు నోటీసులను జారీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాకు 2400 రూపాయలు పూజా రకానికి కింటాకు 2320 కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తే మిల్లు సీజ్ చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సైతం సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అందుకు అనుగుణంగా క్రిమినల్ కేసులు సైతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం 340 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అందులో సన్న రకం దాన్యం కొనుగోలు చేయడానికి 82 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశం రైతులు ఉపయోగించుకొని ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ 500 రూపాయలు క్వింట కు పొందాలని సూచించారు. రైతులు ఏ సమస్య వచ్చినా సమన్వయంతో వ్యవహరించి నార్కట్పల్లి అద్దంకి రహదారిపై ప్రయాణికులకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు సమన్వయం పాటించాలని కోరారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, సీఐ వీరబాబు, ఎస్సై వెంకటేశ్వర్లు, అధికారులు వాజీదు, కోటేశ్వరి, రుసుంద్రమని, సైదా నాయక్ తదితరులు ఉన్నారు



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

*తుర్కపల్లి, నవంబర్ 11 ప్రభాత వా ర్త*

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన వడ్లను రైతులు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ చొప్పున అందిస్తుందని అట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మిల్లర్ల ఎక్కడైనా సహకరించకపోతే సరియైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తాడిపత్రిలను ప్రొవైడ్ చేస్తున్నట్టు తెలిపారు. మాదాపురం, పల్లెపహాడ్, వాసాలమర్రి గ్రామాల్లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా ఐకెపి సెంటర్ల నిర్వాహకులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు ప్రతిరోజు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని అమ్మిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. 24 గంటల్లో అమోంట్ రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని అన్నారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని అన్నారు. జిల్లాస్థాయిలో కోర్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తుతే సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. పోచంపల్లి మండలంలో చాలావరకు వడ్లు కొనుగోలు జరిగిందని, తుర్కపల్లి మండలం లో వరి కోతలు పూర్తికానందు వల్ల ఆలస్యం జరుగుతుందని అన్నారు. రైతులు నాణ్యమైన వడ్లను సెంటర్లో అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏవో శ్రీ ఉమా ఏఈవోలు పృథ్వీరాజ్, ఉమారాణి, దివ్య, రైతులు పాల్గొన్నారు



# ప్రజావాణికి 39 దరఖాస్తులు.ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

*ప్రభాతవార్త, సూర్యాపేట:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి సమస్యలపై విన్నపాలను స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా దరఖాస్తులను పంపడం జరుగుతుందని వాటి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్లోనే వివిధ శాఖల సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా వారి అటెండెన్స్ వివరాలు నివేదికను పంపాలని హాజరు శాతం సరిగా లేని వారి పనితీరును పరిరక్షించాలని కలెక్టర్ తెలిపారు న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం పై కమిటీలను ఏర్పాటు చేసి మండలాలు వారిగా మున్సిపాలిటీల వారిగా కమిటీలను ఏర్పాటుచేసి లిట్రసి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చదువు రాని వారిని గుర్తించడం జరిగిందని మొదటి దశగా 27,840 మందికి వాలంటీర్స్ ద్వారా చదువు నేర్పించడం జరుగుతుందని, దీని కొరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతంగా జరగాలని మన ఎనిమరేటర్స్ సూపర్వైజర్లు జాగ్రత్తగా నింపాలని జిల్లాలో ఇప్పటివరకు 54 వేల 626 గృహాలను సర్వే చేయడం జరిగిందని ప్రజలు పూర్తిగా సహకరించాలని ఏ అధికారి కూడా సెల్ ద్వారా వివరాలు సేకరించరని దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి ఓటీపీని కూడా అడగరని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి జి డి వో శంక ర్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ ,పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



## కార్తీక మాసం వనభోజన కార్యక్రమం నిర్వహించిన మహిళలు

..నూతనకల్.. నవంబర్ 11 ప్రభాతవార్త

..కార్తీక మాసం వనభోజన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మహిళలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అంతా ఒక్కచోట చేరి వనంలోని ఉసిరి చెట్టుకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలను తయారుచేసి మహిళలంతా సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు సామ పుష్ప,



అనంతుల మల్లేశ్వరి, సునీత, శిల్ప, మంజుల, సంధ్య, దేవేంద్ర, రమ, భవాని, పద్మ, కవిత, సింధు, అరుణ తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్ అమీన్ సింగ్

మద్దిరాల / నవంబర్ 11 : ప్రభాత వార్త:

మండల పరిధిలోని ముకుందపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాడు తాసిల్దార్ అమిన్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నాణ్యత పరిమాణాలను తాలు, దొడ్డు వడ్లు తేమ 17 ఉండే విధంగా మట్టి పెల్లలు లేకుండా చూసుకొని కాంటాలను వేగవంతం చెయ్యాలని కాంటాలు వేసిన బస్తాలను నిల్వ ఉండకుండా లారీలను రప్పించుకొని లోడులను పంపియాలని తెలిపారు. దిగుమతి అయినాలారీ ల రైతుల వివరాలు ట్యాబ్ లో నమోదు చేసి త్వరగా బిల్లులు పెట్టాలని



సూచించారు. కొనుగోలు కేంద్రంలో వేలాంటి అవకతవకలు జరిగిన కఠినచర్యలు ఉంటాయని కొనుగోలు కమిటీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సిసి రమేష్, విఓ ఏ రాజేశ్వరి, రైతులు, కొనుగోలు కమిటీ వారు పాల్గొన్నారు

## రేణికుంటలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు

రాజపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

రాజాపేట పశు సంవర్ధక శాఖ , తెలంగాణ ప్రభుత్వం, మండల పశువైద్య శాల వారి ఆధ్వర్యంలో సోమ వారం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో గేదెలలో, తెల్ల పశువులు,( ఆవులకు, యెడ్లకు) వాటి దూడలు( నాలుగు నెలల వయస్సు నుండి) పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమములో నార్మల్ మాజీ పాలక వర్గ సభ్యులు చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి, జి. అశోక్, టీ. శ్రీకాంత్ గ్రామ పశుపోషకులు , రైతులు పాల్గొన్నారు



## సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన స్పెషల్ ఆఫీసర్, ఎంపిఓ బృందం

రాజపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

రాజాపేట స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యామ్ సుందర్, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ బృందం సోమవారం "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" లో బాగంగా పుట్టగూడెం, మల్లగూడెం, కొండేటి చెరువు, బసంతపూర్ గ్రామాలలో కార్యమాన్ని పర్యవేక్షించారు. పాముకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించారు. రికార్డులు తనిఖీ చేశారు



## వాహనం అదుపుతప్పి డ్రైవర్ మృతి...

ఆలేరు నవంబర్ 11 ప్రభాతవార్త

డీసీఎం వాహనం అదుపుతప్పి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆలేరు బహదూర్ పేట జాతీయ రహదారిపై సోమవారం సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఎస్ ఐ రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్లే క్రమంలో అదుపుతప్పి స్థానిక వున్నా కల్వటును ఢీకొని లోయలో పడి డ్రైవర్ వెంకట సీతారాం వయసు 40 అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు

## గురుకుల పదవ జోనల్ స్థాయి క్రీడలు..

రాజపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదవ జోనల్ స్థాయి బాలుర విభాగం క్రీడలు రాజాపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల లో సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బి.సక్రునాయక్, జోనల్ ఆఫీసర్ ఎస్. విద్యారాణి, ఎంఈఓ.సిహెచ్ రమేష్, ఎస్సై ఉపేందర్ హాజరై ప్రారంభించారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు మీరు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. జేపీసీ సక్రు నాయక్, జోనల్ ఆఫీసర్ విద్యారాణి, డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి, స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్, క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్, పిడి వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాహనం అదుపుతప్పి డ్రైవర్ మృతి

ఆలేరు నవంబర్ 11 ప్రభాతవార్త

డీసీఎం వాహనం అదుపుతప్పి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆలేరు బహదూర్ పేట జాతీయ రహదారిపై సోమవారం సంఘ ఎస్ ఐ రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి హైదరాబాద్ వెళ్లే క్రమంలో అ దుపుతప్పి స్థానిక వున్నా కల్వటును ఢీకొని లోయలో పడి డ్రైవర్ వెంకట సీతారాం వయసు 40 అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు



## చేనేత కార్మికులు ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా.

..ఆలేరు నవంబర్ 11 ప్రభాతవార్త

చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి త్రిఫ్ట పథకం ద్వారా వచ్చినటువంటి డబ్బులను ప్రభుత్వం విడుదల చేసింది అధికారికంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చేనేత కళాకారులు చెక్కులు అందజేశారు. ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యం వల్ల 60 రోజుల నుండి రేపు మాపు అని జాప్యం చేస్తూ చేనేత కళాకారులకు రావాలిసినటువంటి త్రిఫ్ట డబ్బులు వారి సేవింగ్ అకౌంట్ లో జమ చేయకపోగా సిబ్బంది లేరు అని షాకులు చెబుతూ రోజులు గడుపుతున్నారు చేనేత కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చేనేత వ్యవస్థ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నటువంటి సందర్భంలో చేనేత కళాకారుల ఆర్థిక ఇబ్బందుల వలన రావాల్సినటువంటి బ్యాంకు నుండి రాకపోవడంతో సోమవారం ఆలేరు ఎస్ బి ఐ బ్యాంకు ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ స్పందించి ఈ వారం లోపు ప్రత్యేకగా కౌంటర్ పూర్తిగా మీకు రావాల్సిన డబ్బులను మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని హామీ . ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్ గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్ రచ్చ హనుమంతు ఎలగందుల సిద్దులు చింతకింది గిరిప్రసాద్ రమేష్ గుజ్జ అశోక్ అమృతం నరసింహులు బేతి ఆంజనేయులు చింత కింది వేణుగోపాల్ ఎలగందుల యాదగిరి చింతకింది మార్కండేయ బిర్రు వెంకటేష్ చింతకింది కృష్ణమూర్తి బేతి సత్యనారాయణ గుజ్జ మనోహర్ చింతకింది బద్రి ఎలగందుల నాగరాజు బేతి రవి రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## కోమటిరెడ్డి ని కలిసిన ఏపూరి

తిరుమలగిరి నవంబర్ 11 ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర సినిమాతోగ్రఫీ మరియు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సోమవారం నాడు ఏపూరి యుద్ధ నౌక ఏపూరి సోమన్న కలిసి తుంగతుర్తి నియోజకవర్గం పరిస్థితుల గురించి వివరించారు. నియోజకవర్గానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు



## ఎం. డి. జానీ అంత్యక్రియలకు గౌటే లక్ష్మణ్ సాయం.

రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్తరాజపేట

గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎండి జానీ కుటుంబానికి సోమవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమం లో మిత్రులు ఎర్ర గోకుల జస్వంత్, ఎండి ఉస్మాన్, ఎండి కలీం, పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, పి. కిరణ్, దోమల ఆంజనేయులు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజపేటలో భజన

## ఆశ్రమం ఆధ్వర్యంలో భజన

రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్త న జరిగింది . ప్రసాద దాతలు నమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి కూతురు మేక సుప్రజా రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మేక వెంకటేశ్వర రెడ్డి, తల్లి మేక రాజమ్మ, భార్య సాయి కృపా రెడ్డి, పెద్దకొడుకు భరద్సింహారెడ్డి, రెండవ కొడుకు జయసింహారెడ్డి, మూడవ కుమారుడు సాయి షణ్ముఖ (నరసింహారెడ్డి), కొత్త జాల గ్రా మఠాకూర్ ఉపేందర్ సింగ్, మోతిబాయ్, ఠాకూర్ ధర్మేందర్ సింగ్, లావణ్య, ఠాకూర్ ఆకాంక్ష, ఠాకూర్ హర్షద్ సింగ్, నాగేందర్ సింగ్ , సోనియా, రచిత్ సింగ్, శివాన్ష్ సింగ్ జితేందర్ సింగ్, మోనిక, విహనా ఠాకూర్ , రాజపేటకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి దంపతులు, కుమారులు, చల్లూరు గ్రామానికి చెందిన శేఖర్, భవాని దంపతులు చంద్రయ్య యాకమ్మ కుటుంబ సభ్యులు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు



## జోనల్ స్థాయి క్రీడల పోటీల ఆహ్వాన పత్రికలో నిబంధనలకు నీళ్లు.

రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో సోమవారం ప్రారంభమై ఐదు రోజులపాటు జరిగే జోనల్ స్థాయి క్రీడల సందర్భంగా జోనల్ ఆఫీసర్ విద్యారాణి పేరుతో ప్రచురించిన ప్రత్యేక ఆహ్వాన పత్రం తప్పులతో పాటు ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఉంది. దీంతో ఈ విషయంపై బహిరంగ చర్చ తో పాటు విమర్శకు ఆస్కార ఏర్పడింది. రాజపేట మండల ప్రత్యేక అధికారి , ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి శ్యాంసుందర్ పేరు ప్రచురించక పోవడం, మండల అభివృద్ధి అధికారి పేరు తప్పుగా రాయడం లాంటి పొరపాట్లు దొర్లాయి. ఈ విషయంపై సంబంధిత బాధ్యులను అడగగా సరిగా స్పందించలేదు

## స్వామివారికి ఘనంగా జలాభిషేకం

మోతె.. నవంబర్11, ప్రభాత వార్త..

మండలం లోని ఉర్లుగొండ గ్రామంలో నాగులగుట్టపై నిర్మించిన శ్రీ పార్వతి సమేత నాగలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మొదటిరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జలబిందెలతో డప్పుచప్పుల నడుమ ఆలయానికి చేరుకున్నారు. స్వామివారి విగ్రహాలకు, ఆలయం ముందు ప్రతిష్ఠించే ధ్వజస్తంభానికి జల బిందెలతో జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల బృందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొండపల్లి గోపాల్ రెడ్డి, ఉర్లుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ వెంకటలక్ష్మి నరసింహారెడ్డి, కే శేఖర్ రెడ్డి , కె.రవీందర్ రెడ్డి, కె.విజయేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న ,గ్రామ పెద్దలు , భక్తులు పాల్గొన్నారు